నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
సోమవారం | సెప్టెంబర్ 09 2024 | www.navatelangana.com

నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్



నవతెలంగాణ -జడ్చర్ల

జడ్చర్ల పట్టణంలో చెన్నయ్య మరియు ఆయన భార్య ఇద్దరు కావలి నరసింహ ఆటోలో ఎక్కి న్యూ బస్టాండ్ లో దిగారు. వారు వెళ్ళాక చూస్తే ఆటోలో బ్యాగ్ మరియు బ్యాంక్ పాస్ బుక్ ఆధార్ కార్డులున్నాయి. అవి గమనించిన ఆటో డ్రైవర్ కావాలి నరసింహ ఆటో యూనియన్ అధ్యక్షుడు హాజీ కి ఫోన్ ద్వారా చెప్పగా యూనియన్ అధ్యక్షుడు హాజీ చెన్నయ్యకు ఫోన్ చేసి విషయం చెప్పగా వారు వచ్చిన తర్వాత యూనియన్ అధ్యక్షుడు హాజీ వాళ్లకి బట్టల బ్యాగు ఆధార్ కార్డు బ్యాంక్ పాస్‌బుక్ అందజేశారు.నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవరును యూనియన్ అధ్యక్షులు అభినందించారు

రక్తదాన శిబిరానికి తరలిన ముస్లిం సోదరులు

నవ తెలంగాణ మహబూబ్‌నగర్



మిలాద్ ఉన్ నబీ వేడుకలను పురస్కరించుకొని ఆదివారం హైద రాబాద్ ఫలక్ నుమాలోని బసెరా ఫంక్షన్ హాల్‌లో మెగారక్తదాన శిబిరం నిర్వహి ంచారు. శిబిరంలో రక్తదానం చేయ డానికి వెళుతున్న ముస్లిం సోద రుల ప్రత్యేక బస్సును సయ్యద్ అఫ్రోజ్ షాఖాద్రీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా బజ్మె కాజ్మియ ఖాద్రీయ జిల్లా అధ్యక్షుడు జహంగీర్ పాషా ఖాద్రీ మాట్లాడుతూ శిబిరంలో దాదాపు జిల్లా కేంద్రం నుంచి 200 మంది యువకులు రక్తదానం చేయ డానికి వెళుతున్నట్లు తెలిపారు. మనం ఇచ్చే రక్తదానం వల్ల ఒకరి ప్రాణా లను కాపాడవచ్చని అన్నారు.కార్యక్రమంలో అబ్దుల్ ఖుద్దుస్ ఖాద్రీ, ఖాజామైనద్దీన్, ఇలియాజ్ ముజాహిద్. అజ్గర్ హుస్సేన్, అమీర్ ఖాజ్మీ, అఫ్రోజ్, తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా పెబ్బేటి అఖిల్ రెడ్డి



నవతెలంగాణ- జడ్చర్ల

జడ్చర్ల పట్టణంలోని విశ్వహిందూ పరిషత్ నగర కార్యదర్శి పెబ్బేటి అఖిల్ రెడ్డి ని వినాయక ఉత్సవాల కమిటీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జడ్చర్ల పట్టణంలో విశ్వహిందూ పరిషత్ నగర కమిటీ సమావేశం ఏర్పాటు చేసుకొని అఖిల్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంవత్సరం జరగబోయే వినాయక చవితి ఉత్సవాలు నిమజ్జనం కార్యక్రమాలను దగ్గరుండి చూసుకొని ఎలాంటి అవంతరాల కు చోటు లేకుండా చూసుకుంటానని అఖిల్ రెడ్డి అన్నారు.కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కరకాల జగపాల్ రెడ్డి, మండల అధ్యక్షుడు కృష్ణమూర్తి సెక్రెటరీ రాఘవేందర్, మాతృ మండల అధ్యక్షులు గంగుల లావణ్య, బజరంగ్ దళ్ అధ్యక్షులు నంబి నిఖిల్, మాజీ విహెచ్ పీ అధ్యక్షులు మరికంటి సురేందర్, రంగనాథ్ ,విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

జైనాలిపూర్ ఉచిత మెగా వైద్య శిబిరం



నవతెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజల్లో పెరుగుతున్న సీజన్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని సుశ్రుత ప్రజా వైద్యశాల వారు ఆదివారం మహబూబ్ నగర్ రూరల్ మండలంలోని జైనాలిపూర్ లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ మనోహర్ రెడ్డి, డాక్టర్ రాజేష్ అజ్మీరు, డాక్టర్ హరీష్ రెడ్డి, డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ సుస్మిత దంతూరి,డాక్టర్ ప్రత్యూష మెగా శిబిరానికి హాజరైన ప్రజలను పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఇచ్చి పలు సూచనలు చేశారు.సుశ్రుత ప్రజా వైద్యశాల వారు సరైన సమయంలో ప్రజలు ఇబ్బంది పడుతున్నప్పుడు నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం పై ఆ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

వెంకటయ్యకు ఘన నివాళి

నవతెలంగాణ- మహమ్మదాబాద్



బహుజన సామాజిక వర్గాని చైతన్య పరుస్తూ ఉపాధ్యాయ వృత్తిలోఎంతో పేరు తెచ్చుకున్నపిఆర్ టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ,అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు కొండమోళ్ళ వెంకటయ్య మృతిచెందడం ఎంతో బాధాకరం అన్నారు.మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండల పరిధిలోని గాదిర్యాల్ గ్రామానికి చెందిన కొండమోళ్ళ వెంకటయ్య ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా వికారాబాద్ జిల్లా పరిగి మండలంలోని కాలాపూర్ గ్రామంలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు.శనివారం సాయంత్రం గుండె పోటు రావడంతో హైదరాబాద్ హాస్పిటల్ తరలిస్తుండగా మార్గ మధ్యంలో మరణించాడు. మృతునికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఉపాధ్యాయుడు మరణంతో గాదిర్యాల్ గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

జన విజ్ఞాన వేదిక జిల్లా నూతన కమిటీ ఎన్నిక

నవ తెలంగాణ మహా బూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి



జన విజ్ఞాన వేదిక గత 36 సంవత్సరాలుగా ప్రజల కోసం సైన్స్ ప్రగతి కోసం సైన్స్ పర్యావరణ పరిరక్షణ కోసం సైన్స్ సత్యాన్వేషణ కోసం సైన్స్ అనే అంశాల కోసం గ్రామాలల్లో పట్టణా లలో వివిధ రకాల సామా జిక అంశాల పైన నిరం తరం శ్రమిస్తూ పని చేస్తున్నది. నాగర్‌కర్నూల్ జిల్లా ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠ శాలలో జన విజ్ఞాన వేదిక 4వ జిల్లా మహా సభలు ఘనంగా నిర్వహించారు. ఈ జెవీవీ రాష్ట్ర ఉపా ధ్యక్షులు జితేందర్ హాజరై ప్రజలందరూ చాలా విషయాలలో మోస పోతున్నారని సైన్స్ ద్వారా వీటన్నింటిని దూరం చేయవచ్చన్నారు జిల్లా అధ్యక్షులుగా బి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణఉపాధ్యక్షులుగా బలరాం, మహమూద్, శ్రీనివాసులు ,కృష్ణ, కోశాధికారిగా ఎన్‌పీ వెంకటయ్య కార్యదర్శులు గోపాల్,నెహ్రూ ప్రసాద్, యాదయ్య, వెంకటరమణ చంద్రమౌళి , కరుణాకర్ రెడ్డి, జిల్లా నాయకులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర నాయకులు జితేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు గీతా రాణి గారు,శంకర్, తిరుపతయ్య, అశోక్, లక్ష్మణ్, కృష్ణయ్య, మహేష్, రాములు, వసంత కుమార్, మధు సూదన్, వెంకట్‌స్వామి, శ్రీనివాస్ , వెంకటేష్ గౌడ్, ఈదయ్య, చంద్రయ్య శ్రీను, హరిత ఉన్నారు.

కోడూరు జీపీ వర్కర్ కొండన్న కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

నవ తెలంగాణ మహబూబ్ నగర్

కోడూరు గ్రామపంచాయతీ వర్కర్ కొండన్న కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ డిమాంఢ్ చేశారు. కోడూరు గ్రామపంచాయతీ కార్మికుడు కొండన్న ప్రభుత్వ ఆదుకొని ఒకరికి ఉద్యోగం కల్పించాలని కడియాల మోహన్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు

జిల్లా కోకో క్రీడా సంఘం అధ్యక్షులుగా కొత్వాల్

నవతెలంగాణ -మహబూబ్‌నగర్

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కో కో క్రీడా సంఘం అధ్యక్షుడిగా మరోసారి ఒబెదుల్ల కొత్వాల్ ను ఎన్నుకున్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా లోని నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ భవనం సర్వ సభ్య సమావేశము ఎన్నికల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కోకో క్రీడా సంఘం అధ్యక్షుడిగా మరోసారి ఒబెదుల్ల కొత్వాల్ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. వివిధ జిల్లాల నుంచి నగర్ కర్నూలు జిల్లా నుండి 20 మంది ,నారాయణపేట జిల్లా నుంచి 15 మంది, వనపర్తి జిల్లా నుంచి పదిమంది, గద్వాల నుంచి 15 మంది సీనియర్ క్రీడాకారులు వ్యాయామ విద్య, ఉపాధ్యాయులు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమానికి రాష్ట్ర కోకో సంఘము ప్రతినిధిగా వేల్పుల కుమార్ ఎన్నికల అధికారిగా పవన్ కుమార్ రెడ్డి, రైల్వే టీం కోకో శిక్షకులు నరేష్ పాల్గొని కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.అధ్యక్షులుగా శ్రీఓబేదుల్లా కోత్వాల్,కార్యదర్శి: జిఏ విలియం ,కోశాధికారి మధు కుమార్,ఉపాధ్యక్షులు :శ్రీనివాస్ ఎన్నికైనట్లు తెలిపారు.

అడవి మేతపై అధికారుల ఆంక్షలు ?

నల్లమల అడవిలో చెంచులు, గిరిజనులకే కాదు మూగ జీవాలకు సైతం కష్టాలు మొదలయ్యాయి.నల్లమల అటవీ ప్రాంతంలో అత్యధికంగా తుండే తూర్పు పాడ పశువులు, మాచర్ల గొర్రెలకు గ్రాసం సమస్య ఏర్పడింది.అటవీ అధికారులు అడవిలోకి నిషేధం విధించడంతో మూగ జీవాలు విలవిల లాడుతున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో ఒంగోలు గిత్తను రాష్ట్ర పశువుగా గుర్తించినట్లుగా తెలంగాణలో తూర్పు పాడ పశువులకు నేషనల్ బ్యూరో ఆనిమల్ జనటిక్ రీసెర్చ్ వారు గుర్తింపు ఇచ్చింది. ఈ పశువులు అధికంగా విస్తారమైన నల్లమల ప్రాంతమైన అచ్చంపేట, అమ్రబాద్, మన్ననూరు, లింగాల,పదర, బల్మూరు ప్రాంతాలల్లో అధికంగా ఉంటాయి.2500 మంది రైతులు 10 వేల పశు వులును కాపాడుతూ...వస్తున్నారు. అయితే అటవీ అధికారులు ఆదేశాలతో ఈ పశువులకు తిండి కరువయ్యింది. అటవీ ప్రాంతానికి పశువులు వెల్లరాదని మాచర్ల గొర్రెలను సైతం నిషేధిస్తూ...అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


- వర్షాకాలంలో అడవిలోకి నిషేధంపై యాదవుల ఆందోళనలు
- కష్టాల్లో తూర్పు పాడ పశువులు... మాచర్ల గొర్రెలు
- అడవి గ్రాసానికి దూరంగా పశువులు
- వృక్ష సంపదపై చిత్తశుద్ధి లేని పాలకులు
- పాడతూర్పు ఆవుల ఫామ్ పెడితే జాతి పరిరక్షణ



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంతో పాటు సమీప ప్రాంతాల రైతులు అధికంగా పశుపోషన ఆధారంగా జీవిస్తుంటారు. పశుపోషన, పాడిఅభివృద్ధి పట్ల తెలంగాణ ప్రభుత్వం శీతకన్ను ప్రదర్శిస్తోంది. తూర్పుపాడ , మాచర్ల గొర్రెలను అటవీ ప్రాంతానికి వెల్లకుండా కట్టడి చేస్తున్నారు.మైదాన ప్రాంతంలో ఖరీఫ్ సాగుతో పశువులు గొర్రెలను మేపడానికి మేత దొరకదు. ప్రతి ఏటా వర్షా కాలంలో పశులు, గొర్రెలను తీసుకొని పశువుల కాపరులు అడవికి వెల్తుంటారు. ఈసారి అడవిలోకి వెళ్లకుండా నిషేధం పెట్టడంతో మూగ జీవాలకు మేత కరువ య్యింది. అరుదైన తూర్పు పాడ పశువులు, మాచర్ల గొర్రెల జాతీ మనుగడనే ప్రశ్నార్ధకంగా మారింది.అటవీ ప్రాంతంలో బలిష్టంగా పెరిగే పశు జాతి జీవాలపై ప్రభుత్వమే చర్యలు కాపాడేలా చర్యలు తీసుకోవాలి. భారత ప్రభుత్వం 2020 మార్చిలో 44 జాతీయ తూర్పు పాడ పశువుగా గుర్తించారు. తెలుపు, ఎరుపు,నలుపు రంగులో ఉండే ఈ పశువులు వ్యాధినిరోధక శక్తిని కల్గిఉంటాయి. బండి లాగడం, పొలం దున్నడంలోనూ..మిగితా వాటికంటే మేలుగా ఉంటాయి. సాదు జంతువులుగా ఉండే వీటికి వ్యాధినిరోధక శక్తి అధికంగా ఉంటుంది.వీటితో పాటు మాచర్ల గొర్రెలకు సైతం జాతీయ స్థాయిలో గుర్తింపు ఇచ్చారు.వీటిని నల్లమల అటవీ ప్రాంతం ఆసరగా పెంచుతారు. వీటికి రోగ నిరోధకశక్తి అధికంగా ఉండటమే గాక తక్కువ సమయంలో బలంగా పెరుగుతోంది. మాంసం రుచికరంగా ఉంటుంది. ఇటు తూర్పు పాడ పశువులు, అటు మాచర్ల జాతి గొర్రెల భవిష్యతు ప్రశ్నార్ధకంగా మారింది.

పశువుల పరిశోధన కేంద్రం ఏర్పాటు చేస్తే...





నల్లమల అటవీ ప్రాంతంలో ఆదిమ జాతికి చెందిన చెంచులే గాక బలిష్టమైన పశుజాతి సైతం ఇక్కడ ఉంది. అందుకే నల్లమల ప్రాంతంను కేంద్రంగా చేసుకొని ఇక్కడ పాడ తూర్పు పశువుల పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయాలని కొంత కాలంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. పశుపరిశోధన కేంద్రం ఇక్కడ ఏర్పాటు చేస్తే.. మేలురకమైన పశువుల ఉత్పత్తి జరుగుతంది.

పశువుల పరిశోధన కేంద్రం ఇక్కడ అవసరం

మూగ జీవాల కోసం ఒక పరిశోధన కేంద్రం నల్లమల కేంద్రంగా ఏర్పాటు చేస్తే...లాబదాయకంగా ఉంటుంది. ముఖ్యంగా తూర్పు పాడ,మాచర్ల గొర్రెలు రోజు రోజుకు తగ్గిపో తున్నాయి.అందుకే వాటి పరిరక్షణ అవసరం ఎంతైన ఉంది. వీటికి భూమిపై ఉండే పచ్చి బయళ్ల మేత అయితే ఆరోగ్యదాయకం. ముఖ్యంగ రైతులు ఒకే పశువులతో సంపర్గం చేయిస్తే..పశువులలో నాణ్యత లోపిస్తోంది. అందుకే దూరంలో ఉన్న వాటితో కలిపిస్తే.. మేలు రకమైన పశు సంతతి ఏర్పడుతోంది.

రమేష్, ఎడీ, పశువైద్యకేంద్రం నాగర్‌కర్నూల్

జంతువుల నుండి రక్షణ కోసమే అడవిలోకి వెల్లవద్దంటున్నాం.

నల్లమలలో పులులు, చిరుతల సంఖ్య పెరిగింది. వీటి నుండి రక్షణ కోసమే అడవిలోకి వెల్లవద్దంటున్నాం. ముఖ్యంగా నల్లగొండ జిల్లా నుంచి ఒక్కో రైతు 2 నుంచి 4 వేల పశువులు నల్లమలకు వస్తున్నాయి.పరిమితంగా ఉన్న గడ్డి స్థానిక పశువులకు సరిపోదు. అందుకే బయట నుండి పశు వులు,గొర్రెలను నడివిలోకి రావద్దని చెబుతున్నాం. దీన్ని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు. రైతులు, కాపరులు సహకరించి నిబంధనలు పాటించాలని కోరుతున్నాం.

రోహిత్‌రెడ్డి డీఎఫ్ఓ నాగర్‌కర్నూల్

వాడవాడల్లో గణపతులు



నవతెలంగాణ -జడ్చర్ల

జడ్చర్ల పట్టణంలోని మూడో వార్డు కాలనీలోని ఎస్ ఆర్ నగర్ కాలనీవాసులు ఘనంగా వినాయక చవితి జరుపుకున్నారు.ఎస్సార్ నగర్ కాలనీలో వినాయకుడిని పూజలు చేశారు. వినాయక చవితి మొదటి పూజను వెంకయ్య పల్లి మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి దంపతులు నిర్వహించారు.ఈ యొక్క పూజ కార్యక్రమంలో కాలనీ వాసులు మహిళలు మరియు హర్షిత్ రెడ్డి, దీక్షిత్ రెడ్డి, సిద్ధాత్ రెడ్డి, మోక్షిత్ రెడ్డి, విక్కీ, మణికంఠ, మున్నా మరియు వారి తల్లిదండ్రులను పాల్గొన్నారు

బాలానగర్ : మండల కేంద్రంతో పాటు వాడవాడలలో విగ్నేశ్వరుడు శనివారం పూజలు అందుకున్నారు చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా వాడవాడల్లో బొజ్జ గణపతులు పూజలు అందుకున్నారు. బాలనగర్ మండల కేంద్రంలో రచ్చకట్ట వద్ద లంబోదరునికి మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలోగణనాథునికి అనునాతునికి ఘనంగా పూజలు నిర్వహించారు.ఒక్కొక్క గ్రామంలో దాదాపు పది విగ్రహాల కంటే ఎక్కువ నిలబెట్టి పూజలు నిర్వహిస్తున్నారు. వినాయక విగ్రహాల వద్ద ఎక్కడ డీజేలకు పర్మిషన్ ఇవ్వలేదని బాలానగర్ ఎస్ఐ తిరుపాల్ జి అన్నారు.మండల పరిధిలోని 37 గ్రామ పంచాయతీలలో ఒక్కొక్క గ్రామంలో 10 విగ్రహాల కంటే ఎక్కువగా ఉన్నాయని తెలిపారు.



త్రివర్ణ పతాక ఆకారంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం




బాలానగర్ : రాజాపూర్ మండల కేంద్రంలో త్రివర్ణ పతాక ఆకారంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయ త్రివర్ణ పతాక ఆకారంలో రంగులతో అలమ లకున్నది. ఇది ఎమ్మెల్యే సొంత నిర్ణయామ కాంగ్రెస్ పార్టీ నిర్ణయం.

రెండుసార్లుగా రాకపోకలకు అంతరాయం

-పొరుతున్న చెరువులు,వాగులు, వంకలు

నవతెలంగాణ -బాలానగర్

ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామ గ్రామాలలో జలమయం కావడంతో చెరువులు నిండటంతో వాగులు వంకలు పొరడంతో రైతుల హర్షం మరో పక్క వాహనదారులకు ఇబ్బందులు బాలానగర్ మండల పరిధిలోని తీయ రహదారి నుండి పేట మహబూబ్నగర్ వెళ్లే ముద్దాయి చెరువు వద్ద కాంట్రాక్టర్ ఫ్లై ఓవర్ నిర్మించడానికి పనులు ప్రారంభించారు. ఇటీవల బాలానగర్ మండలం నుండి ఈరన్న పల్లి వరకు ఈరన్న పల్లి వరకు జడ్చర్ల మాజీ శాసనసభ్యులు లక్ష్మారెడ్డి 11 కోట్ల 50 లక్షల రూపాయలు విలువచేసే డబల్ బి టి రోడ్డు పనులను ప్రారంభించారు. ప్రారంభమై రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వలన డబల్ రోడ్డు వేశారు ఫ్లై ఓవర్ కల్వర్టులు మార్చారు.వర్షాకాలం రావటంతో పనులు ప్రారం భించడంతో గత నాలుగు రోజుల కిందట భారీ వర్షం రావటంతో మట్టి కొట్టుకుపోవడంతో రాక పోకలకు అంతరాయం ఏర్పడింది. ఇంజనీర్ వెంక టేశ్వర రెడ్డి తాత్కాలికంగా పైపులు వేసి రాకపోకలను కొనసాగించారు. గత నాలుగు రోజులు దారులు ప్రజలు ఇప్పలు ఇబ్బందులకు గురవయ్యారు. శనివారం రాత్రి మళ్లీ భారీ వర్షం రావడంతో ఎవరు పక్కన వేసిన పైపులు కొట్టుకుపోయాయి.



ఓబేదుల్లా కొత్వాల్‌కు సన్మానం

మహ బూబ్ నగర్

మహబూబ్‌నగర్ రియల్ ఎస్టేట్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్‌ను సన్మానించారు. అలాగే జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ మొహమ్మద్ అహ్మద్ అలీ,కో చైర్మన్ హైదర్ అలీ కన్వీనర్స్ అన్సారి ,చందు యాదవ్ కృష్ణయ్య, ఇతర జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులను కోత్వాల్‌కు శాల్వలతో సన్మాని ంచారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ ప్రవీణ్ కుమార్, వెంకటేష్ గౌడ్, రియాజుద్దీన్ ,ఆంజ నేయులు, స్పోకెస్ పర్సన్ రమేష్, కోర్ కమిటీ సభ్యులు చికిరాల శ్రీని వాస్, హైదరాబాద్ కన్వీనర్ తఫీజ్ అలీ, మీడియా సెల్ ఇంచార్జెస్ శ్రీను రాథోడ్, శ్రీనివాస్, కో కన్వీనర్, దిలీప్, వేణుగోపాల్ పాల్గొన్నారు.



లంబోదారుడా .... ఇటు చూడవయ్యా !

- కులానికో మండపం .. గల్లి గల్లి కో గణేషుడు
- మారుతున్న దైవ భక్తి స్వరూపం ?
- కాలుష్యంగా మారుతున్న భూగర్భ జలాలు
- మట్టి వినాయకుడి స్థానంలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్
- పరిష్కారం మార్గం చూపని ప్రభుత్వాలు

3 9 11 రోజుల పండుగ అన్ని రకాల కాలు ష్యాలకు నిలువెత్తు రూపం.. చిన్న ఊరు వాడ దాటి కులానికి ఒక్క ..మతాన్ని ఒక్క లంబోదరుడి పూజలు. విగ్రహం తయారీ నాటి నుండి నిమజ్జనం వరకు వాడే పరికరాలే కాలుష్యానికి కారణ భూతాలు అవుతున్నాయి. ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే కఠినం నిర్ణయాలతో పరిష్కారం చూపని ప్రభుత్వాలు.



నవతెలంగాణ- మహబూబ్ నగర్

బ్రిటిష్ పాలన నిరంకుశ వ్యతిరేక పోరాటం అది. తిరగబడ్డ ఉద్యమకారులను చంపడం నిర్బంధి .స్తున్న రోజులు అవి. దేశ స్వతంత్ర పోరాటంలో ప్రజలలో అవగాహన పెంచి పోరాటంలో భాగస్వామ్యం చేసే ఉద్దేశంతో 1893 ఏడాదిలో బాల గంగాధర్ తిలక్ గణేష్ ఉత్సవాలను ప్రారం భించారు. ఆ పోరాటంలో మన కళా సాంస్కృతిక అంశాలను జోడించి ఊరికో విగ్రహం గల్లికో పండుగ పేరుతో స్వతంత్ర పోరాటంలో ప్రజలను కదిలించిన పండుగనే ఈ గణేష్ ఉత్సవాలు. ఒక ఊరు అంత చెరువులోని నల్ల మట్టిని తీసుకువచ్చి విగ్రహాన్ని తయారుచేసి ఆ ఊరిలో పచ్చని పత్రిలు పండ్లతో ఊరువాడ మధ్యలో భజన కీర్తనలతో 3,9,11 రోజులపాటు ప్రజా ఉద్యమాలను నేర్పుతూ జరిగిన పండుగ గణేష్ ఉత్సవాలు. కాలక్ర మేన సాంప్రదాయ పద్ధతులు మారి గణేష్ ఉత్స వాలు వికృత రూపాలు దాచుతున్నాయి. కోలాటం భజన స్థానాలలో డీజేలు, బొడ్డెమ్మలు బతుకమ్మల స్థానంలో రికార్డింగ్ డ్యాన్సులు కుల మతాలకు అతీతంగా కలిసి ఆడే పాడే మండపాల దగ్గర కులం మతం సాంప్రదాయాలతో జరుపుకుంటున్న రోజులు ఇవి. తక్కువ సమయం ఎక్కువ విగ్రహాలు రంగురంగుల కలర్లతో ఆకర్షణీయమైన గణేష్ విగ్రహాలు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ రూపాలు ధరించు కున్నాయి. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు పూజలు అందుకుంటున్నరోజు మొదలుకొని నిమజ్జనం వరకు శబ్దం, జలం,వాయు,భూ కాలు ష్యం రూపం లో జీవరాసుల ప్రాణాలు తీయడానికి కారణం అవుతున్నాయని పరిశోధ నిపుణులు తెలిపారు.



ఘనంగా ప్రారంభమైన గణేష్ ఉత్సవాలు.....

సెప్టెంబర్ 7వ తేదీన మహబూబ్ జిల్లా వ్యాప్తంగా 90 శాతం ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ గణేష్ విగ్రహాల ప్రతిష్ఠించారు. మహబూబ్నగర్ పట్ట ణంలో 9 రోజులు గ్రామీణ ప్రాంతాలలో మూడు లేక ఐదు రోజులకు చెరువులు కుంటలు లో నిమ జ్జనం చేస్తారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి మున్సి పల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ వివిధ రాజకీయ పార్టీల నాయకులు మత పెద్దలు కుల సంఘాల పెద్దలు గల్లీ గల్లీలో నాయకులు పూజలతో ఘనంగా ఉత్స వాలు ప్రారంభమైనాయి. జిల్లా పోలీస్ యంత్రా ంగం అనుమతి తీసుకోవాలని ప్రభుత్వం పెట్టిన నిబంధనం తూచా తప్పకుండా పాటిం చాలని ఇచ్చిన ఆదేశాలు నామమాత్రం అమలు అవుతున్నాయి. గల్లీలో రోడ్లకు అడ్డంగా డీజేలు పెట్టి ప్రజలను ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వాలు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కఠిన నిర్ణయాలు అమలు చేయడం లేదని పలువురు సామాజికవేత్తలు విమర్శలు చేస్తున్నారు. భూకంపాలు అతి భారీ వర్షాలు హతివేడికి నీటి కాలుష్యానికి కారణం అవుతున్న రసాయనాలను నిర్మూలించి ప్రజలను సమర్ధంలో మంచి భక్తిలో నడిపించడంలో పాల కులు విఫలం అవుతున్నారని విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా గణేష్ ఉత్సవాలు ఏ ఉద్దేశ్యంతో బాలగంగాధర్ తిలక్ ప్రారంభించారు ఆ చరిత్రను నేటి తరం ప్రజలకు వివరించి ఇక్కడ జరుగుతున్న పేద ధనిక ఆర్థిక పోరాటాలకు పాలకుల విధానాలకు వ్యతిరేకంగా ఈ ఉత్సవాలు ఒక రకంగా ఉపయోగపడాలని పలువురి అభిప్రాయం.

గ్రామ సమస్యలు పరిష్కరించండి



నవతెలంగాణ-ఆత్మకూర్

అమరచింత మండలంలోని పామిరెడ్డి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ ఆదివారం సీపీఎం నాయకులు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ గ్రామ కార్యదర్శి డి.మోహన్ మాట్లాడుతూ గ్రామంలోని పాఠశాలలో ఉన్న మంచినీటి ట్యాంక్ శిథిలమైందని కొత్త ట్యాంకు నిర్మించి గ్రామస్తులకు తాగు నీరు అందించాలని, అదేవిధంగా గ్రామంలో వీధిలైట్లు, బస్టాండ్‌లో ఉన్న ఐమాస్ట్ లైట్లు మరమ్మతు చేయాలని, ఇటీవల కురిసి వర్షాలకు ఇండ్లు కూలిన బాధితులను ఆదుకోవడంతో పాటు, పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని గ్రామంలో యువకులకు ఆటస్థలం కేటాయించాలని వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ నాయకులు రాజు, శంకర్, వెంకటేష్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

రామన్‌పాడ్ ప్రాజెక్టులో అరుదైన చేప లభ్యం



నవతెలంగాణ -మదనాపురం

మదనాపురం మండలంలోని రామన్‌పాడ్ ప్రాజెక్టులో అరుదైన 'పొందుగా' చేప లభ్యమైంది. ఆదివారం ప్రాజెక్ట్ గేట్లు మూయడంతో అజ్జకోలు గ్రామ యువకులు చేపల వేటకు వెళ్లగా జలాశయంలో 12 కిలోలకు పైగా ఉన్న పొందుగా చేప లభ్యమంది. ఈ రకం చేపలు ఎక్కువగా సముద్రపు ప్రాంతాల్లో ఉంటాయని మన ప్రాంతంలో దొరకడం చాలా అరుదని మత్స్యకారులు తెలిపారు. ఒకేసారి పెద్ద చేప చిక్కడంతో యువకులు హర్షం వ్యక్తం చేశారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాల్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న బాల్‌రెడ్డి

నవతెలంగాణ-వీపనగండ్ల

వీపనగండ్ల మండల కేంద్రంలో నవంబర్ 9, 10 తేదీల్లో జరిగే సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ మండల కార్యదర్శి బాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన గ్రామ మహాసభలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఆందోళన, పోరాటాలు నిర్వహించాలని కార్యకర్తలకు సూచించారు. జిల్లా మహాసభలు విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ 1 వ శాఖ కార్యదర్శిగా ఆశన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా గోవర్ధనగిరి గ్రామంలో రెండో శాఖ మహా సభలు నిర్వహించారు. రెండవ శాఖ కార్యదర్శిగా ఖాజా హుస్సేన్ ఎన్నుకున్నారు. అలాగే బొల్లారం గ్రామంలో మొదటి శాఖ మాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శిగా తిరుపతయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.డి.మహబూబ్ పాషా, కృష్ణయ్య, మురళి, సీనియర్ నాయకులు నాగిరెడ్డి మండల కమిటీ సభ్యులు బాలగౌడ్, బి.కృష్ణయ్య, వెంకటస్వామి, సీహెచ్ వెంకటయ్య, రవి ప్రసాద్, ఖాజాహుస్సేన్, నాయకులు నక్క ఆంజనేయులు, వెంకటేశ్వరగౌడ్, వెంకన్నగౌడ్, రామకృష్ణ, నరసింహ, కురుమయ్య, నాగరాజు, శ్రీనివాసులు, కృష్ణయ్య మదగం శ్రీనివాసులు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

నీట మునిగిన పంటల పరిశీలన



నీట మునిగిన వరి పంటను పరిశీలిస్తున్న ఎంపీ డీకే అరుణ

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని ఖానాపురం గ్రామ శివారులో ఇటీవల కురిసిన వర్షాలకు నీట మునిగిన దాదాపు 30 ఎకరాల వరి పంట పొలాలను ఆదివారం మహబూబ్‌నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే.అరుణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలోనే అధికారులతో సమావేశమై పంట నష్టం గురించి అధికారులతో చర్చించి రైతులను ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి, ఆత్మకూరు మున్సిపల్ ఫోర్ లీడర్ అశ్విని కుమార్, ఆత్మకూరు మున్సిపాలిటీ ఒకటో వార్డు కౌన్సిలర్ చెన్నయ్య నాయకులు వినోద్, అరుణ్, చందు, సద్దల వెంకటరాములు, ఆంజనేయులు, రైతులు, ఖానాపురం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వరద నీటిలో గల్లంతైన పశులకాపరి

నవతెలంగాణ -ఆత్మకూర్



తిరుపతన్న (ఫైల్)

ఆత్మకూరు మండల పరిధిలోనిమేడపల్లి గ్రామానికి చెందిన పశువుల కాపరి వరద నీటిలో గల్లంతైనట్లు ఎస్సై నరేందర్ తెలిపారు. ఎస్సై వివరాల మేరకు మేడపల్లి గ్రామానికి చెందిన తిరుపతన్న రోజుమాదిరిగా శనివారం ఉదయం తమ పశువులను రామన్‌పాడ్ వైపు మేతకు తీసుకెళ్లాడు. తిరిగి సాయంత్రం ఇంటికి తిరిగివస్తుండగా గ్రామ సమీపంలోని దోరాయి కుంట అలుగు వద్ద దాటుతుండగా నీటిలో కాలు జారిపడడంతో నీటి ఉధృతికి కొట్టుకు పోయాడు. విషయం తెలిసిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఫైర్ సిబ్బందితో కలిసి వచ్చి గాలింపు చర్యలు చేపట్టారు. మృతుడి తమ్ముడు శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేందర్ తెలిపారు.

ఆస్పత్రి ఆవరణలో డ్రైనేజీ లేక అవస్థలు



నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డ్రైనేజీ వ్యవస్థ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆసుపత్రి సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం వస్తే ఆస్పత్రి ఆవరణలో చేరే నీరు బయటికి పోవడానికి సరైన కాలువ లేక పోవడంతో వర్షపు నీరు ఆసుపత్రి లోపలికి వస్తున్నాయని, దీంతో రోగులకు వైద్య సేవలందించేందుకు ఇబ్బందులు పడుతున్నామన్నారు. వర్షం నీరు వెళ్లేందుకు ఇంకుడు గుంత ఏర్పాటు చేసినా అది నిండి ఆసుపత్రిలోకి నీరు చేరుతుందని వారు వాపోయారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ఆస్పత్రి ఆవరణలో డ్రైనేజీ నిర్మించాలని వారు కోరుతున్నారు.

ప్రజావ్యతిరేక విధానాలు ఎండగట్టండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ
- ప్రజా సమస్యలపై పోరాటానికి సిద్ధం కండి : జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్
- సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న జాన్‌వెస్లీ



పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

నవతెలంగాణ- పాన్‌గల్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ అన్నారు. మండలం తెల్లరాళ్లపల్లి గ్రామంలో ఆదివారం శేఖర్‌యాదవ్ అధ్యక్షతన సీపీఎం శాఖ 11వ మహా సభలు నిర్వహించారు. ఈ మహాసభకు జాన్‌వెస్లీతో పాటు జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా సీపీఎం సీనియర్ నాయకులు సాయిలు పార్టీ జెండాను ఆవిష్కరించి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన మహాసభలో జాన్‌వెస్లీ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలకు ఒరిగిపెట్టిందేమీ లేదని విమర్శించారు. బీజేపీ పాలనలో మతతత్వాలు రెచ్చగొట్టి ప్రజలపై, మహిళలు, సామాజిక వర్గాలపై దాడులు కొనసాగుతున్నాయన్నారు. నిరుద్యో సమస్య, రైతుల సమస్య పరిష్కరించలేదని కార్మికుల హక్కులను కాలరాస్తోందన్నారు. బీజేపీ ప్రభుత్వం ప్రజల సమస్యలను గాలికి వదిలేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. ఎండి.జబ్బార్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు పని చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్ గ్యారెంటీలను అమలు చేయడం లేదని కేవలం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేసిందని మిగతా హామీలు అమలు చేయలేదన్నారు. రైతులకు రుణమాఫీ రెండు లక్షలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టత లేదన్నారు. కేవలం 40 శాతం మందికి రైతులకు రుణమాఫీ అయ్యిందని మిగితా 60 శాతం ముందుకి మాఫీ కాలేదన్నారు. భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఒక ఎకరానికి రూ.20వేల పరిహారం చెల్లించాలని, ఇల్లు కూలిపోయిన బాధితులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, చెరువులు కుంటలు, భీమా, కేఎల్ఐ తెగిపోయిన కాలువలు, రోడ్లను మరమ్మతు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి ఎం.బాల్యానాయక్ మాట్లాడుతూ పాన్‌గల్ మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబరు 10 నుంచి 17 వరకు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలని, పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామ కార్యదర్శి జములయ్య, నాయకులు శేఖర్ యాదవ్, కృష్ణయ్య, నాగన్న, భీమయ్య, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

చదువుకు మించిన ఆస్తి లేదు: ఎంపీ డీకే అరుణ

నవతెలంగాణ-ఆత్మకూర్

చదువుకు మించిన ఆస్తి మరోటి లేదని మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే. అరుణ అన్నారు. ఆత్మకూరు మండల పరిధిలోని మస్తీపురం గ్రామంలో నిర్మించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనాన్ని ఆదివారం ఆమె మక్తల్ ఎమ్మెల్యే వాకటి శ్రీహరితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ సీఎస్ఆర్ కంపెనీ సహకారంతో రూ.కోటి10 లక్షలతో నిర్మించారన్నారు. భవన నిర్మాణానికి ఇంటలిజెన్స్ ఐజీ రమేష్‌రెడ్డి కృషిని ఆమె అభినందించారు. సీఎస్ఆర్ కంపెనీ రూ.72 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.75 లక్షలు మంజూరు చేసిందని తెలిపారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థానానికి వెళ్లాలని ఆకాంక్షించారు. విద్యలో మార్పు కోసం కేంద్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుదన్నారు. ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకొని విద్యార్థులకు విద్యను బోధించాలని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలపై శ్రద్ధ తీసుకోవాలన్నారు. కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి మాట్లాడుతూ.. దేశంలో విద్యా ప్రమాణాల్లో తెలంగాణ రాష్ట్రం 35వ స్థానంలో ఉందని పేర్కొన్నారు. కావున విద్యను అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. 2014 నుంచి 2023 వరకు గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో విద్యా ప్రమాణాలు పడిపోయాయని ఆయన విమర్శించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ బడుల బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలలు కేవలం రంగుల ప్రపంచాన్ని చూపిస్తాయి కానీ విద్యా ప్రమాణాలు ఏమీ ఉండవన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు అందరూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారేనన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలోని పాఠశాలల మరమ్మతలకు రూ.16.50 లక్షలు ఖర్చు చేసినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా రూ.17 కోట్లతో సీసీ రోడ్లు వేసినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా రూ.20 లక్షలతో గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం కొనసాగుతుందని అదేవిధంగా మస్తీపురం గ్రామానికి సీసీ రోడ్ ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్ర ఇంటలిజెన్స్ ఐజి రమేష్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాల భవన నిర్మాణానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా మధుసూదన్‌రెడ్డి కృషి అభినందనీయమన్నారు. ప్రస్తుతం విద్య ఒకటే సరి పోదని నైపుణ్యత ఉండాలన్నారు. చాలామంది విద్యార్థులు డిగ్రీలు పొంది ఉద్యోగాల కోసం లేక క్యూలో నిలబడుతున్నారన్నారు. ప్రస్తుతం నైపుణ్యం గలవారు లేక 45 శాతం ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. కావున యువతకు చదువు ఒక్కటే చాలదని ఉపాధి పొందేందుకు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందుకోసమని ప్రభుత్వాలు నైపుణ్య కేంద్రాల స్థాపించాలని ఆయన సూచించారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ఉండేందుకు మాతృభాషనే ఉత్తమమని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం విద్య వంతులను, పెద్దలను గౌరవించడం లేదని కావున విద్యతోపాటు సంస్కారం కూడా విద్యార్థులకు ఉపాధ్యాయులు నేర్పించాలని ఆయన సూచించారు. విద్యార్థులు ఇంటికి వచ్చిన తర్వాత తల్లిదండ్రులు వారిపై దృష్టి పెట్టాలని ముఖ్యంగా సెల్ ఫోన్ ఎక్కువగా వాడకుండా ఉండడం మంచిదని, అలాగే యువత మత్తుకు బానిస అవడం,సైబర్ నేరాలు పెరగడం దురదృష్టకరమన్నారు. విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి, జడ్చర్ల శాసనసభ్యుడు అనిరుద్ రెడ్డి, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, మండలా విద్యాధికారి లక్ష్మణ్ సింగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కేశం నాగరాజు గౌడ్, వనపర్తి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సాయినాథ్ రెడ్డి, పాఠశాల చైర్మన్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

అదనపు గదుల నిర్మాణానికి భూమి పూజ

అమరచింత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్మించనున్న అదనపు గదుల నిర్మాణానికి ఆదివారం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.40.50లక్షలతో అదనపు గదులు, సైన్స్ గది నిర్మించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు, టీచర్ పోస్టుల భర్తీకి చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. అదేవిధంగా తన సొంత నిధుల నుంచి 30శాతం కేవలం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఖర్చు చేస్తానని తెలిపారు. నియోజకవర్గంలో కేవలం పాఠశాలల మరమ్మతులకు రూ.16.50 లక్ష లు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. పాఠశాల ప్రాంగణంలో ఉదయం, సాయంత్రం నడకోసం వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. అమరచింత మండల కేంద్రానికి జూనియర్ కళాశాల మంజూ రైందని వచ్చే విద్యా సంవత్సరం నుంచి తరగ తులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు పలు సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, మండల విద్యాధికారి భాస్కర్‌సింగ్, మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ, వైస్‌చైర్మన్ గోపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కేశం నాగరాజుగౌడ్, మహేందర్ రెడ్డి, అరుణ్‌కుమార్, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

అభివృద్ధి పనుల కోసం విరాళాలు



నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు పట్టణంలోని సుంకులమ్మ గుడి అభివృద్ధి పనుల కోసం ఆదివారం దాతలు విరాళాలు అందజేశారు. మేకల ఎల్లయ్య, గోవర్ధన్ ఆచారి, వెంకటేశ్వరశర్మ ఇరుముడి కార్యక్రమం మిగులు డబ్బులు రూ.5వేలు, బాలాజీ కమ్యూనికేషన్స్ ప్రొప్రైటర్ వేణుగోపాల్‌శెట్టి రూ.5వేలు, అలాగే సుభాష్ పెయింటింగ్ డబ్బాలు, ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుడి ప్రాంగణంలో దాదాపు 60 ట్రిప్పుల మట్టి వేశారు. ఈ సందర్భంగా దాతలకు సుంకులమ్మ ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

అలాగే పట్టణంలో స్వయంభుగా వెలిసిన మిట్ట భక్తాంజనేయ స్వామి ఆలయం ఆవరణలో దాతలసాయంతో అభివద్ధి పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



విడియో సాంగ్ పోస్టర్ విడుదల



నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరుకు చెందిన డాన్స్ మాస్టర్ నవీన్‌కూమార్ రూపొందించిన గణపతి సాంగ్ పోస్టర్లను శనివారం భక్తాంజనేయ స్వామి దేవాలయంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్, వైస్ చైర్మన్ కర్రె స్వామి, నాయకులు గౌని వేమారెడ్డి, విజయవర్ధన్ రెడ్డి, మేకల ఎల్లయ్య, డాక్టర్ భరత్‌కూమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయుడు, భానుప్రకాష్ రెడ్డి, కొంతం దయాకర్ రెడ్డి, బుజ్జి, కృపాకర్ రెడ్డి, పాలెం బాలరాజు, రంగం నరసింహ,ఆంజనేయలు నాయుడు, కో ప్రొడ్యూసర్ కె.వినోద్, రాజు, మన్యం, రాజశేఖర్, అనిల్, కిషోర్ ,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

వాడవాడల్లో కొలువుదీరిన గణనాథులు



పెబ్బేరులో నెలకొల్పిన గణనాథుడు




నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు పురపాలక కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం గణనాథులు మండపాల్లో కొలువు దీరారు. యువజన, గ్రామ సంఘాల ఆధ్వర్యంలో వివిధ ఆకృ తుల్లో అందంగా అలంకరిచిన మండపాల్లో వివిధ రూపాల్లో ఉన్న గణనాథులను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. పెబ్బేరు ఆంజనేయ స్వామి ఆలయం వద్ద నిర్వాహకులు మట్టి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. రాత్రి వేళ మండపాల వద్ద నిర్వహించిన భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు అకట్టుకున్నాయి.

మదనాపురం మండలంలో..

మదనాపురం మండలంలోని ఆయా గ్రామాల్లో వాడవాడల్లో యువకులు మం డపాలను ఏర్పాటు చేసి గణనాథులను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు.



మదనాపురంలో కొలువుదీరిన గణనాథుడు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నాగర్‌కర్నూల్

సోమవారం | సెప్టెంబర్ 09, 2024 | www.navatelangana.com



విలేకర్లకు సన్మానం

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ పట్టణంలో అంతర్జాతీయ విలేకరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రముఖ పత్రికా విలేకరుకీ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారికి కట్టా శ్రీనివాస్ ముదిరాజ్ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కట్టా శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సమాజంలో నీతి నిజాయితీతో రాత్రనక పగలనక అనునిత్యం ప్రజా సమస్యలను ఏకరువు పెడుతూ వాటిపై ఎవరికి తలొగ్గకుండా ఎప్పటికప్పుడు తమ కలానికి పదును పెడుతూ పెన్నులే గన్నులై ప్రత్యేక కథనాలు ప్రచురిస్తూ ప్రభుత్వాలకు బాధ్యతలను విలేకరులు గుర్తు చేస్తారన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న విలేకరులు మల్లికార్జున సాగర్, చక్కెర రామచందర్, కర్నే వెంకటేష్, జల్లాపురం సురేందర్, ఎండి.ఎజాస్, స్వాములు, గోవింద్, చారకొండలను సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కొల్లాపూర్ మున్సిపాలిటీ కో-ఆప్షన్ మెంబర్ ఎండి.రుక్మద్దీన్, ఎల్ఐసీ పాషా, ఎండి.సుల్తాన్ పాల్గొన్నారు.

సాయుధ రైతాంగ పోరాటానికి.. నిజమైన వారసులు కమ్యూనిస్టులే

- సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఆంజనేయులు

నవతెలంగాణ-కల్వకుర్తి

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఆంజనేయులు అన్నారు. మండలంలోని ముకురాల, జంగారెడ్డిపల్లి గ్రామాలలో శనివారం నిర్వహించిన గ్రామ శాఖల మహాసభలలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సెప్టెంబర్ 10 నుంచి 17 వరకు తెలంగాణ వారోత్సవాలను పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవాలని కోరారు. తెలంగాణలో దోపిడి, వెట్టి చాకిరి విముక్తి కోసం ఆనాటి నిజాంకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ఎన్నో పోరాటాలు చేశారని అన్నారు. ఆంధ్ర మహాసభ పేరుతో కమ్యూనిస్టు పార్టీ నాయకులు గ్రామ గ్రామానా సభలు సమావేశాలు పెట్టి ప్రజలను చైతన్యవంతం చేశారని గుర్తు చేశారు. కమ్యూనిస్టు పార్టీ నాయకుల పోరాట ఫలితంగా 10 లక్షల ఎకరాల భూ పంపిణీ జరిగిందని గుర్తు చేశారు. అనంతరం ఆయా గ్రామాలలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు మల్లారెడ్డి, వెంకటేష్, చింత ఆంజనేయులు, సిద్దయ్య, పరమేష్, వెంకటయ్య, ఎల్లయ్య, హుస్సేన్ ఉన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ మున్సిపాలిటి పరిధిలోని దేశీటిక్యాల వార్డులో వినాయక మండపం దగ్గర దేశిటి క్యాల హనుమాన్ యూత్ ఆధ్వర్యం లో రెడ్‌క్రాస్ సొసైటి సహకారంతో స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రెడ్‌క్రాస్ సెక్రటరీ సి.రమేష్ రెడ్డి మాట్లాడు తూ హనుమాన్ యూత్ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన యువతి, యువకులను నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో యూత్ రెడ్‌క్రాస్ జిల్లా కన్వీన ర్ డి.కుమార్, దేశీటిక్యాల హనుమాన్, యూత్ సభ్యులు కళ్యాణ్ రెడ్డి, సురేందర్ రెడ్డి, చంద్రకుమార్ రెడ్డి పాల్గొన్నారు.

డ్యూయల్ డ్రెస్‌కు పెంచిల వితరణ

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని చేన్నపురావపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలకు తన 25 వేల రూపాయల సొంత ఖర్చులతో పాఠశాల విద్యార్థుల కోసం 23 డ్యూయల్ డెస్క్ బెంచిలను పాఠశాలకు గ్రామ మాజీ సర్పంచ్ చింద వెంకటస్వామి వితరణ చేశారు. విద్యార్థుల సౌలభ్యం కోసం పాఠశాలకు డ్యూయల్ డెస్క్ బెంచీలను అందజేసినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శేఖర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాంబాబు శెట్టి, నాగరాజు, చింది ఒకలయ్య ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని చంద్రబం డ తండాలో గత రాత్రి అనారోగ్య కారణంగా మృతి చెందిన మూడ వత్ బదిలి మృతి చెందింది. విష యం తెలిసిన సీని యర్ నాయకు లు మేకల చంద్రయ్య, రామ్ లాల్ యాదవ్, కొత్తపేట సింగిల్ విండో డైరెక్టర్ బాలు నాయక్ మృతుని పార్థిక దేహం పై పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతదేహానికి నివాళులు అర్పించారు.

'నిరుపేదలకు అండగా తలసాని అనిల్ రెడ్డి'

నవతెలంగాణ - ఊరుకొండ

బడుగు బలహీన వర్గాల నిరుపేద ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందించి అండగా నిలబడుతున్న ప్రజానాయకుడు జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అని కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. ఆదివారం మండలంలోని రాచాలపల్లి గ్రామానికి చెందిన ఇప్పలపల్లి మైసమ్మ(55) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మండల నాయకులు జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపి, తనవంతుగా రూ.5వేల ఆర్థిక సాయం తఅందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటయ్య, నరేష్ యాదవ్, కృష్ణ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

అలుపెరుగని పోరాట యోధుడు లింగోజిరావు

- జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్



నవతెలంగాణ-తెలకపల్లి

అలుపెరుగని పోరాట యోధు డు లింగోజీ రావు అని ఆయన అం దించిన ఆశయాలను కొనసాగిస్తామ ని నాగర్‌కర్నూలు జిల్లా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్ అన్నారు. ఆదివారం కామ్రేడ్ లింగో జి రావు 11వ వర్ధంతిని తెలకపల్లి మండల పరిధిలోని గడ్డంపల్లి గ్రామంలో కామ్రేడ్ లింగోజిరావు స్మారక స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ లింగోజిరావు తెలంగాణ సాయిధ రైతాంగ పోరాటంలో కొరియర్‌గా పనిచేసి అనేకసార్లు జైలు జీవితాన్ని గడిపారన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గోపాస్ లక్ష్మణ్ నాయకులు జగదీష్, రామకృష్ణ, తిరుపతయ్య, జానకిరాముడు, బాలీశ్వర్, బుచ్చన్న కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సొంత డబ్బుతో వినాయకుని మండప నిర్మాణం



నవతెలంగాణ-వంగూరు

మండలంలోని ఎల్లమ్మ రంగాపూర్ గ్రామంలోని చెన్నకేశవ ఆలయం వద్ద వినాయకుని మండపం కోసం అచ్చంపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు క్యామ మల్లయ్య తన సొంత డబ్బులు 2 లక్షలుతో వినాయకుని మండపాన్ని కట్టించి దళితుల వెన్నుదండుగా ఉంటానని తెలిపారు. ఈ మండపాన్ని ప్రారంభించడానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెన్నకేశవ ఆలయానికి సంబంధించిన వ్యక్తులందరికీ ముందు ముందు చిన్నపాటి మీటింగులు, ఫంక్షన్స్ అయితే పెట్టుకునే అందుకు వీలుగా ఉంటుందన్నారు. రంగాపూర్ మీదుగా వెళ్లే బస్సులు రాకపోవడంతో ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వస్తే వెంటనే స్పందించి కల్వకుర్తి, అచ్చంపేట డిపో మేనేజర్లతో మాట్లాడి రెండు రోజులలో బస్సు నడిపే విధంగా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి పాండురంగారెడ్డి చింత ఆంజనేయులు దివిటి రాజు శ్రీను ఆనంద్ రెడ్డి చర్ల నాగరాజు మేకల కృష్ణయ్య రాజు రెడ్డి బాలస్వామి ఆలయ చైర్మన్ వెంకటేశ్వర్లు శివశంకర్ కాంగ్రెసు శ్రేణులు యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మళ్లీ తెగిన బైరాపూర్ కాజ్ వే

- బైరాపూర్, గనుగట్టు తండాలకు రాకపోకలు బంద్
- బొల్లంపల్లి చెరువుకు చేరుతున్న వరద నీరు



నవతెలంగాణ-వెల్దండ

వెల్దండ మండలంలో శనివారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా మండల పరిధిలోని బైరాపూర్ కాజ్ వే వరద దాటికి మళ్లీ తెగిపోయింది. అలాగే మండల పరిధిలోని గానుగట్టు తండ బ్రిడ్జి పైనుండి వరద నీరు రావడంతో మండల కేంద్రానికి ఆయా గ్రామా ప్రజలకు రాకపోకలు బంద్ అయ్యాయి. దీంతో వెల్దండ సీఐ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్సై కురుమూర్తి, తహసీల్దార్ రవికుమార్ బ్రిడ్జిల వద్దకు చేరుకొని పోలీసులొచ్చే బ్రిడ్జిపై నుండి ఎవరు వెళ్లకుండా కాపుల ఏర్పాటు చేశారు. వరద ప్రవాహంతో బోల్లంపల్లి చెరువు పూర్తిగా నిండి అలుగు పారింది. అలాగే కుప్పంలో ఉమ్మడి గ్రామ పంచాయతీ పరిధిలోని మైసమ్మ పలుగు చెరువు సాగం వరకు వరద నీటితో నిండింది. ప్రధానంగా మండలంలో మోస్తార్ వర్షాలు కురిసిన తలకొండపల్లి మండలంలో చెరువులు తెగడం వల్ల వరద నీరు మండలానికి ఎక్కువగా వస్తున్నట్లు అధికారులు తెలిపారు. గానుగట్టు తండా బ్రిడ్జి వద్ద పీఆర్ఏఈ మహేందర్, మండల ఆర్ఐ శంకర్ సందర్శించి పరిశీలించారు.

కాలం చెల్లిన విత్తనాలు అమ్మిన

ఫర్టిలైజర్ యజమాని

- గుట్టుచప్పుడు కాకుండా రైతుకు విత్తనం ప్యాకెట్ ఖరీదు చెల్లించిన వైనం







నవతెలంగాణ-అచ్చంపేట

పట్టణంలోని ఫర్టిలైజర్ వ్యాపారులు దుకాణాలను ఇష్టానసారంగా నిర్వహిస్తున్నారు. కొనుగోలు చేసిన విత్తనాలకు, ఎరువులకు బిల్లులు ఇవ్వడం లేదు. ఫర్టిలైజర్ దుకాణాల నిర్వహణపై అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కరువైంది. దీంతో ఫర్టిలైజర్ వ్యాపారం మూడు పువ్వుల ఆరు కాయలు సాగుతుంది. కాలం చెల్లిన విత్తనాలు అంటూ రైతులను మోసం చేస్తున్నారు. మండల పరిధిలోని సిద్దాపూర్ గ్రామానికి చెందిన బాలయ్య అనే రైతు పట్టణంలోని పద్మాలయ ట్రేడర్స్ దుకాణంలో జులై నెలలో కృష్ణవేణి కంపెనీకి చెందిన om-3 రకానికి చెందిన మిరప విత్తనాలు కొనుగోలు చేశాడు. వ్యవసాయ పొలంలో విత్తనం వేశాడు. నెలరోజులు గడిచినప్పటికీ మొలకలు రాకపోవడంతో ఫర్టిలైజర్ యజమాని ప్రశ్నించారు. గుట్టుచప్పుడు కాకుండా రైతుకు కొనుగోలు చేసిన వితరణ ఖరీదు చెల్లించి చేతులు దులుపుకున్నారు. విషయం ఆలోస్యంగా వెలుగులోకి వచ్చింది. రైతు బాలయ్య దగ్గర ఉన్న మిరప విత్తనాల కవర్‌ను పరిశీలించగా లాట్ నెంబర్ కేఏస్ 002 73, డేట్ ఆఫ్ ప్యాకింగ్ ఏది 16-06-2023, గడువు తేదీ 31-3- 2024 అని ముద్రించి ఉంది. రైతు కొనుగోలు చేసింది.

జూలై నెలలో కానీ వాస్తవానికి విత్తనాల ప్యాకెట్ మార్చి 31 వరకే కాలం చెల్లిపోయింది. ఈ విధంగా కాలం చెల్లిన విత్తనాలను విక్రయిస్తూ రైతులను మోసం చేస్తున్నారు. బయటకి రానివి మరెన్నో సంఘటనలు ఉన్నాయి. రైతులను మధ్య పెట్టి జరిగిన మోసాలను, అక్రమాలను బయటకు రాకుండా ఫర్టిలైజర్ యజమానులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ విషయంపై జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ దృష్టికి నవ తెలంగాణ తీసుకెళ్లగా విచారణ చేసి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతు రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తే ఫర్టిలైజర్ యజమానిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నిజాయితీకి మారుపేరు నరేందర్ : ఎమ్మెల్యే



నవతెలంగాణ-అచ్చంపేట

నిజాయితీకి మారుపేరు నరేందర్ అని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. నరేందర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా మన్ననురు నుండి అమ్రాబాద్ వెళ్లే మెయిన్ రోడ్డున నరేందర్ స్తూపాన్ని కుటుంబ సభ్యులు నిర్మాణం చేశారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు కిల్లె గోపాలు స్తూపాన్ని ఆవిష్కరణ చేశారు. సభ కార్యక్రమానికి పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు దేశ్య నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాయితీకి మారుపేరు నరేందర్ అని నేను 2004లో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అనేక మంది కాంట్రాక్టర్లు ప్రాజెక్టు పనులలో నాణ్యమైన పనులు చేస్తేనే బిల్లులు చేసేవారని ధైర్యంగా సమాధానం చెప్పేవారని గుర్తు చేశారు. నరేందర్ ఎంతో సంపాదించుకోవడానికి అవకాశాలు ఉన్నప్పటికీ నిజాయితీగా విధులు నిర్వహించారని. ఇలాంటి వ్యక్తులు సమాజంలో అరుదుగా ఉంటారన్నారు. చిన్నతనంలో హైదరాబాదులో నేను డాక్టర్ చదువుతుండే వాడిని వారు ఇంజనీరింగ్ చదువుతుండే వారు సుందరయ్య విజ్ఞాన కేంద్రం చదువుకోటానికి వందల సార్లు వెళ్లి నిరంతరం చర్చ చేసే వాళ్ళు ఏది ఉన్నా ఏది ఆశించకుండా నిస్వార్థంగా నీతి నిజాయితీగా నిరాడంబరంగా ఒక కమ్యూనిస్టు నాయకుడిగా చివరి వరకు నిలబడ్డ వ్యక్తి నరేందర్ అన్నారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా తోడుగా సహాయ సహకారాలు అందిస్తామని, ప్రభుత్వపరంగా కావచ్చు, వ్యక్తిగతంగా కావచ్చు అన్ని విధాలుగా తోడుగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు, ఆర్. శ్రీనివాసులు, బి.ఆంజనేయులు, ఆంజనేయులు, జిల్లా నాయకులు శంకర్ నాయక్, మల్లేష్, ఈశ్వర్, నరసింహ, శ్రీనివాసులు, శివరాములు, బాలస్వామి, దశరథం, అశోక్, ఎండి.సయ్యద్, కాంగ్రెస్ మాజీ ఎంపీపీ శ్రీనివాసులు, నాసరయ్య, నరేందర్ కుమారులు, సతీమణి బంధువులున్నారు.

వాడవాడలో గణనాథులు





నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలో వినాయక చవితి నవరాత్రులు పురస్కరించుకొని భక్తులు ఏర్పాటు చేసిన పలు గణేష్ మండపంలలో ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో శాస్త్రోక్తంగా ఆదివారం నిర్వహించారు. రాఘవేంద్ర కాలనీ శివశక్తి సంఘం ఆధ్వర్యంలో చిన్నారులు, మహిళలు ప్రత్యేకించి పూజలు నిర్వహించారు. వివేకానంద నగర్ కాలనీలో గణేష్ మండపంలో ప్రత్యేక పూజలు చేశారు. హౌసింగ్ బోర్డులోని మైల్ స్టోన్ యూత్ ఆధ్వర్యంలో, రెబల్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో, రాఘవేంద్ర కాలనీ రోడ్ నెంబర్ 3లో మున్నూరు యువత ఏర్పాటు చేసిన వీర శివాజీయూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక భారీ గణపతికి పూజలు చేశారు. వివేకానంద యూత్ ఆధ్వర్యంలో టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ పక్కన భారీ గణపతి ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేశారు. రాఘవేంద్ర కాలనీ రోడ్ నెంబర్ 2లో గోల్డ్ ఫేస్ యువ త ఆధ్వర్యంలో భారీ గణపతి ఏర్పాటు చేశారు. బజరంగ్ యువత ఆధ్వర్యంలో భారీ గణపతి వద్ద మున్సిపల్ వైస్ చైర్మన్ సి.బాబురావు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాల వితరణ చేశారు.

మైల్ స్టోన్ యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ..

జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ బస్ స్టాప్ పక్కన వీధిలో ఏర్పాటు చేసిన మైల్ స్టోన్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం ప్రత్యేకంగా అన్న ప్రసాద వితరణ మైల్ స్టోన్ గణపతి మంటపం వద్ద ఆర్టీసీ ఉద్యోగి దాసర్ల రామకృష్ణ పుష్పలత దంపతులచే అన్నప్రసాదం పంపిణీ చేశారు. 1600 మంది పైగా అన్న ప్రసాదాన్ని స్వీకరించినట్లు మైల్ స్టోన్ యూత్ సభ్యులు నరేష్, దాసర్ల ఓంప్రకాష్, హరీష్‌లు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు డాక్టర్ మణి ప్రకాష్, శ్రవణ్ కుమార్, రవి, సూర్య, తేజ వర్ధన్, వంశి పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ముందు బొలెరో ఆటో యూనియన్ అడ్డా ముందు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఏఐఆర్‌టీ డబ్ల్యూఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొదిల రామయ్య, బొలెరో ఆటో యూనియన్ అడ్డ అధ్యక్షులు రాజు, కార్యదర్శి సలేశ్వరం విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఊరుకొండ : గణపతి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా శనివారం మండల పరిధిలోని ఊర్కొండపేట సిందూర గణపతి దేవాలయంలో ఆ విఘ్నేశ్వరునికి తొలి పూజ ఉత్సవాల ప్రారంభామానికి ప్రముఖులు ముఖ్య అతిథులుగా కల్వకుర్తి డీఎస్పీ వెంకటేశ్వర్లు, కల్వకుర్తి సీఐ నాగార్జున, స్థానిక ఎస్సై వీరబాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ మాజీ పాలక మండలి సభ్యులు వారిని సన్మానించారు. అనంతరం శ్రీ పబ్బతి ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో మాజీ పాలక మండలి సభ్యులు మనోహర్ రెడ్డి, నర్సిరెడ్డి, చంద్రయ్య, మల్లేష్, ఆలయ అధికారులు మారుతీ రావు పాల్గొన్నారు.

తెలకపల్లి : మండల కేంద్రంలో, పరిసర గ్రామాలలో శనివారం, ఆదివారం వినాయక చవితి పర్వదిన ప్రారంభ ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకుంటున్నారు. మండల కేంద్రంతో పాటు, గ్రామాలలో, కాలనీలలో గణ నాధుని విగ్రహాలు ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక మండపాలలో నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు, అన్నదానం వితరణ చేశారు. వినాయక చవితి ఉత్సవాలలో పెద్దలు, పిల్లలు, యువకులు పాల్గొన్నారు.

'నీట మునిగిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి'



నవతెలంగాణ- వంగూరు

నీట మునిగిన పంటలకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు అన్నారు. శుక్రవారం సీపీఐ(ఎం) వంగూరు మండల కమిటీ సమావేశం బి.శివ రాములు అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రైతులు వేసిన పంటలు నీట మునిగి పంట చేతికి రాకుండా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ రైతులకు కనీసం పెట్టుబడులు కూడా చేతి కందకుండా అప్పుల పాలై రైతులు అయోమయ స్థితిలో ఉన్నారని అన్నారు. తక్షణమే సర్వేలు నిర్వహించి మొదటగా రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వర్షాలకు ఇండ్లు కూలి నీలమట్టమయ్యాయి. తలదాచుకోవడానికి జాగా లేనటువంటి పరిస్థితుల్లో బాధితులు ఉన్నారని ప్రభుత్వం నష్టపోయిన రైతులకు ఎకరానికి 25వేల వేలచొప్పున పరిహారం అందించాలని, ఇల్లు కూలినటువంటి బాధితులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కూడా విఫలమైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింత ఆంజనేయులు వంగూరు మండల కార్యదర్శి బి.బాలస్వామి మండల కమిటీ సభ్యులు తిరుపతిరెడ్డి శాఖ కార్యదర్శి శంకర్ శ్యామలయ్య బాలేశ్వర్ కాశన్న మీసాల వెంకటయ్య కేశవులు, బొల్లె జగన్ పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు పెద్దకొత్తపల్లి మండల పరిధిలోని వెన్న చర్ల గ్రామంలోని రైతు సంపంగి సుదర్శన్, కొప్పునూరు ఎల్లయ్య వరి పంట పొలాలు దాదాపుగా 5 ఎకరాల పైచిలుకు రాత్రి కురిసిన వర్షానికి వరి పంట పూర్తిగా వరద నీటిలో మునిగిపోయిందివారు తెలిపారు. ఈ విషయాన్ని మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ తెలపగా వెంటనే స్పందించి మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి వెళ్లానని బాధిత ప్రతి రైతును ఆదుకోవడం జరుగుతుందని .

మండల కేంద్రంలో అమ్మాయిల హాస్టల్‌ను ప్రారంభించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం.తారా సింగ్

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలో అమ్మాయిల హాస్టల్‌ను వెంటనే ప్రారంభించాలని, ఖాళీగా ఉన్న హాస్టల్లో నియమించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.తారాసింగ్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్లో సర్వే నిర్వహించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలని ఒక్క వార్డెన్‌తో మూడు హాస్టళ్ల ఇన్చార్జులుగా నియమించడం వలన వార్డెన్లు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. మండల కేంద్రంలో జనరల్ మహిళా హాస్టల్‌ను ప్రారంభించాలన్నారు. హాస్టల్ లేక అనేకమంది విద్యార్థినీలు విద్యకు దూరమైతున్నారని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం ఇబ్బందిగా మారిందని అదేవిధంగా హాస్టళ్లను పూర్తిస్థాయిలో పట్టించుకోవడం లోపం జరుగుతుందనిఆయన అన్నారు. రెగ్యులర్ వర్కర్ల నియమించాలని రెగ్యులర్ వర్కర్లు లేకపోవడం వల్ల ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. హాస్టల్లో పనిచేస్తున్న వర్కర్లందర్నీ రెగ్యులర్ చేయాలని పాఠశాల నుండి హాస్టల్ వరకు వీధిలైట్లు ఏర్పాటు వీధిలైట్లు లేక విద్యార్థులు రాత్రిపూట అత్యవసర పనులకు బయటికెళ్ళినప్పుడు ఇబ్బందులకు గురవుతున్నారని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని రోజుకు ఒక గుడ్డు ఒక అరటిపండు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు విద్యార్థులకు బట్టలు, పెట్టెలు, దుప్పట్లు, ప్లేట్లు, గ్లాసులు, దోమతెరలు విద్యార్థులకు తక్షణమే అందించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అభిరామ్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పును వెనక్కి తీసుకోవాలి

- మండల మాలల చైతన్య అధ్యక్షులు మూలె కుమార్

నవతెలంగాణ-పెంట్లవెల్లి

ఎస్సీ వర్గీకరణ రద్దు చేయాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వెనక్కి తీసుకోవాలని పెంట్లవెల్లి మాలల సంఘం నాయకులు ఆదివారం జరి గే మహబూబ్‌నగర్ మాలల చైతన్య సభకు బయలుదేరారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశ యాలను నిలబెట్టుకుంటూ నిర్మిస్తూ అనగారిన వర్గాలు అందరికీ సమన్వయం తో ఈ పోరాట నిర్వహిస్తున్నామని వారన్నారు. కార్యక్రమంలో మాలల చైతన్య అధ్యక్షులు మూలె కుమార్, తాలూకా అధ్యక్షులు ఎర్ర శీను, మల్లేశ్వరం మాజీ సర్పంచ్ నాగరాజు, పెంటవెల్లి మండల మాలల నాయకులు పాల్గొన్నారు.

అనాధ శవానికి అంతక్రియలు



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

సకల సౌకర్యాలు ఉన్న దరిచేర్చి ఆదుకునే పరిస్థితులు లేని నేటి సమాజంలో బ్రతుకుతున్నాం మనం. కానీ కొంతమంది చావు, పుట్టుకలు చూస్తే మనకు దయ నీయంగా కనిపిస్తాయి. కులం, మతం అనే నీడలో బతుకుతూ స్వార్థ జీవితానికి అలవాటు పడ్డ నేటి సమాజంలో ఇంకా మానవత్వం మిగిలి ఉందని నిరూపించిన సంఘటన పెద్దకొత్తపల్లి మండలం చెన్నపురావుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని మరికల్ గ్రామానికి చెందిన అనే అనాధ కొంతకాలంగా చెన్నప్పరావుపల్లి గ్రామంలోవలస వచ్చి చుట్టుపక్క గ్రామాలలో బిక్షాటన చేసుకొని జీవనం కొనసాగించుకునేవాడు. శనివారం ఉదయం బాటసారులు చూడగా మరణించినట్లు తెలిసింది. సమాచారం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచు చింద వెంకటస్వామి, పెద్దకొత్తపల్లి ఎస్సై సతీష్‌కు సమాచారం ఇవ్వడంతో ఎస్సై మరికల్ గ్రామంలో రాముడుని గురించి ఎంక్వయిరీ చేయడంతో అతనికి ఎవరూ లేరని అతను ఒక అనాధ అని తేలడంతో స్థానిక ఎస్సై సతీష్ సంఘటన స్థలానికి వెళ్లి గ్రామ మాజీ సర్పంచ్ చింద వెంకటస్వామికి తెలుపగా ఆయన, గ్రామ యువ నాయకుడు గులాం రసూల్, యువకులతో కలిసి ఎస్సై ఆ అనాధ శవయాత్రలో పాల్గొన్నారు.ఒ

స్కూటీ పైనుండి కిందపడి జీపీ కార్మికునికి గాయాలు

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో పనిచేస్తున్న ఎదురపల్లి రవి అనే జీపీ కార్మికుడు శనివారం తన సొంత పనిపై కొల్లాపూర్ వెళ్లి తిరుగు ప్రయాణంలో కల్వకోల్ గ్రామ సమీపంలో స్కూటీ అదుపుతప్పడంతో కిందపడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. సమీపంలో ఉన్న వారు అంబులెన్స్‌కు ఫోన్ చేయగా అంబులెన్స్‌లో కొల్లాపూర్ ఆస్పత్రికి తరలించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

నేడు వికలాంగుల అవగాహన సదస్సు.

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని మహిళా సమైక్య భవనంలో సోమవారం వికలాంగుల అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు ప్యారా లీగల్ వాలంటరీ ఎం.శ్రీనివాసులు, నాగరాజులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం ఉదయం ప్రారంభమవుతుందని, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కొల్లాపూర్ సివిల్ కోర్టు జడ్జి మిథాన్ తేజ వస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని వికలాంగులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సాతాపూర్ గ్రామంలో వన భోజనాలు

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరధిలోని సాతాపూర్ గ్రామ ప్రజలు గతవారం క్రితమే గ్రామంలోని పోచమ్మ బోనాల పండుగ నిర్వహించారు. ఆదివారం గ్రామంలోని ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని, రైతులందరూ పాడి, పంటలతో తులతూగాలని ఆశిస్తూ సాతాపూర్ గ్రామంలో కాంగ్రెస్ యువ నాయకులు శివ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామంలో ప్రతి సంవత్సరం లాగే వనభోజనాల కార్యక్రమం (ఊరి బయటకి వెళ్లే కార్యక్రమం)నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాతాపూర్ మండల సీనియర్ నాయకులు గోపాలరావు, మాజీ సర్పంచ్ కుందేళ్ళ పద్మమ్మ పరుశరాముడు, సత్యనారాయణ మాజీ ఎంపీటీసీలు వడ్డే వెంకటయ్య, నారాయణరావు, శివరాజు, యూత్ కాంగ్రెస్ జూపల్లి యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో.. మరొక ప్రభుత్వ బ్యాంక్ ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-వంగూరు

మండల కేంద్రంలో ఒక బ్యాంకును ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు నరేందర్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్న ఐఓబి బ్యాంక్ సేవలు సంతృప్తికరంగా లేవు, ఖాతాల సంఖ్య విపరీతంగా పెరగడం వల్ల ప్రజ లు చాలా ఇబ్బంది పడు తున్నారు. ఎస్బిఐ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లేదా మరొక ఆధునిక ప్రభుత్వ బ్యాంక్ ఏర్పాటు చేయాల్సిన అవసరం చాలా ఉందన్నారు. గతంలో చాలాసార్లు పేపర్లు టీవీలలో వార్తలు వచ్చిన, ప్రజాప్రతి నిధులు వివిధ రూపాల్లో వినతి పత్రాలు ఇచ్చిన కొత్త బ్యాంకు ఏర్పాటు కాలేదు. ప్రస్తుతం ఈ మండలానికి చెందిన వారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. కాబట్టి ఇప్పుడైనా సమస్య పరిష్కారం అవుతుందని ఆశిస్తున్నాం. దయచేసి ప్రభుత్వం లోని పెద్దలు ఈ విషయంపై దృష్టి పెట్టి మండల కేంద్రానికి ఒక కొత్త ప్రభుత్వ ఆధునిక బ్యాంకు శాఖను ఏర్పాటు చేయాలని మండల ప్రజల తరపున ఆయన కోరారు.

పాల బిల్లుల కోసం పాడి రేతుల ధర్నా..

నవతెలంగాణ-ఊరుకొండ

ఆరుగాలం కష్టపడి పనిచేసే రైతన్నలు పంటలు సరిగా పండక పోయిన ఆవులు, గేదెలను పోషిస్తూ పాల బిల్లుల మీద ఆధారపడి జీవనం సాగించే రైతన్నలకు సకాలంలో పాల బిల్లు రాక నానా అవస్థలు పడాల్సి వస్తుందని.. వెంటనే ప్రభుత్వం స్పందించి పాడి రైతుల పాల బిల్లులు సత్వరమే అందించాలని మండల రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కల్వకుర్తి-జడ్చర్ల ప్రధాన రహదారిపై మండల రైతులు.. పాడి రైతుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా కొనసాగించారు. ఈ సందర్భంగా మండల రైతులు మాట్లాడుతూ నెలల తరబడి పాల బిల్లులు రాకపోవడంతో రైతన్నలు పస్తులు ఉండాల్సిన దుస్థితి దాపురించిందని, రైతన్నల విషయంలో ప్రభుత్వం స్పందించి వెంటనే పాల బిల్లులు మంజూరు చేయాలని వివిధ గ్రామాల రైతులు పాలక్యాన్లతో వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. పాడి రైతులకు పాల బిల్లులు మంజూరు చేయకపోతే ఉద్యమాలను ఉధృతం చేయాల్సి వస్తుందని మండల రైతులు హెచ్చరించారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల రైతు సోదరులు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
గద్వాల
సోమవారం | సెప్టెంబర్ 09, 2024 | www.navatelangana.com

సీజన్ వ్యాధులపై అప్రమత్తంగాఉండాలి

నవతెలంగాణ- ధరూర్



ఈ సీజన్ వ్యాధులపై అప్రమత్తంగాఉండాలని ఆశ కార్యకర్త నరసమ్మ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం పలు కాలనీలో ఆశా కార్యకర్త నరసమ్మ ఈ సీజన్ వ్యాధులపై గ్రామ ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని ఇల్లు,ఇల్లు తిరిగి అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా డెంగ్యూ మలేరియా ట్రైఫాయిడ్, జ్వరాలు,దగ్గు, జలుబు, ఇంటి ముందర ఇంటి వెనక ఈ వర్షాకాల సీజన్లో పెంచి ఉన్న కలప మొక్కలు తీసివేయాలి, ప్రతి ఇంట్లో వృద్ధులు చిన్నపిల్లల పట్ల వారి కుటుంబ యజమాని తల్లి దండ్రులు అప్ర మత్తంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

వేషధారంతో విద్యార్థులు

- కేజీబీవీపీ పాఠశాలలో

వినాయక చవితి

నవతెలంగాణ -గట్టు



వినాయక చవితి సందర్భంగా వేషధాలతో విద్యార్థులు గట్టు మండల కేంద్రంలోని ఉన్న కేజీబీవీపీ పాఠశాలలో ప్రిన్సిపల్ గోపీలత ఆధ్వర్యంలో వినాయకుడి విగ్రహం ఏర్పాటు చేసి పాఠశాల విద్యార్థులతో పార్వతీ పరమేశ్వరుడు కుమారుడు విద్యార్థు లతో వేషధానదేశి ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. కార్యక్రమంలోని పాఠశాల విద్యార్థులు ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.

ఎండి పోయిన చెట్టును తొలగించాలి

నవతెలంగాణ -గట్టు



గట్టు మండలం, మిట్టదొడ్డి గ్రామ బస్టాండ్ స్టేజ్ దగ్గర ప్రమాదకరంగా ఎండి పోయిన చెట్టును ఉంది. ఆ ఎండి పోయిన చెట్టును వేంటనే అధి కారులు తొలగించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా సినియర్ నాయకులు మిట్ట దొడ్డి ఇమానెల్ అన్నారు. ఒకవేళ అది గాలికి ఒరిగే కింద పడితే ప్రమాదకరంగా ఉంద న్నారు. దాని వలన విద్యుత్తు అంత రాయం కలుగుతుందన్నారు. కనుక దీనిని వెంటనే విద్యుత్ అధికారులు పంచాయతీ కార్యదర్శి అ చెట్టును తొలగించాలని ఆయన కోరారు.

280 మందికి ఉచిత రక్తపరీక్షలు



నవతెలంగాణ- ఇటిక్యాల

జోగులాంబ గద్వాల్ మునగాల గ్రామం నందు శారద హాస్పిటల్స్ మరియు ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెూలిస్టిక్ హెల్త్ కేర్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 370 మందికి పైగా జ్వరం దగ్గు వాంతులు విరేచనాలు కాళ్ల నొప్పులు కడుపునొప్పి గ్యాస్ ప్రాబ్లం మరియు ఇతర సమస్యలకు ఉచితంగా చూశామన్నారు. ఉచితంగా సెలైన్లు మందులు ఇచ్చామన్నారు.అదేవిధంగా 280 మందికి పైగా ఉచిత రక్తపరీక్షలు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో మా శారద హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్, డాక్టర్ కొప్పుల శైలజ , డాక్టర్ వేద ,హాస్పిటల్ వైద్య సిబ్బంది ఉన్నారు.. ఈ కార్యక్రమంలో మునగాల మాజీ సర్పంచ్ కొప్పుల జయలక్ష్మి , కొప్పుల లక్ష్మీనారాయణ రెడ్డి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-అలంపూర్

గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై ఈనెల 1వ తేదీన మృతి చెందిన డ్రైవర్ స్వాములు కుటుంబానికి ఆదివారం అలంపూర్ పట్టణానికి చెందిన డ్రైవర్ల యూనియన్ తరపున 12 వేల రూపాయలు ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయంగా అందజేశారు. డ్రైవర్ స్వాములు డ్రైవర్ల యూనియన్ లో డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం పని చేశాడన్నారు. ఆయన భౌతికంగా లేకపోవడం బాధాకరమని, డ్రైవర్ల కు సమస్యలు వచ్చినప్పుడు చురుకైన పాత్ర పోషించే వాడని, డ్రైవర్ల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు గుర్తు చేశారు.డ్రైవర్ స్వాములు కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్ల యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాసులు, డ్రైవర్లు మర్దన్, మౌలాలి, హుస్సేన్, మధు, నికర్, అన్వర్, అరీఫ్, రమేష్, అబ్రహం, రాముడు, సునీలు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రేపల్లె దేవదాసు, జిల్లా ప్రధాన కార్యదర్శి జి రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసి లెటర్‌ను అందజేత



నవతెలంగాణ -గట్టు

గట్టు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు గట్టు మండల పరిధిలోని బల్గెర గ్రామానికి చెందిన లక్ష్మీ. మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయ్యింది. 2లక్ష 75వేలు రూపాయలు ఎల్ ఓ సి లెటర్ ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్, నాయకులు రామకృష్ణ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

దీప్ దాస్ మున్సిని కలిసిన

గద్వాల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ- ధరూర్

హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర ఏఐసీసీ ఇంచార్జ్ దీప్ దాస్ మున్సి నివాసం లో గద్వాల జిల్లా కాంగ్రెస్ నాయకులు ధరూరు డి ఆర్ శ్రీధర్, మధుసూదన్ బాబు,అమరవాయి కృష్ణారెడ్డి, అచ్చన్నగౌడు, మోహన్ రావు, లత్తిపుర వెంకటరామిరెడ్డి తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు..



ఇండ్ల మధ్యనే మురుగు

- మురుగు నీరు పారేదెలా...?
- దుర్వాసనతో ప్రజలు పరేషాన్
- డ్రైనేజీ కాలువ లేక మురుగు..
- పట్టించుకోని పాలకులు





నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల మున్సిపాలిటి పరిధిలోని అన్ని వార్డు లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. కాలనీలో పలు ఇండ్లకు డ్రైనేజీ మార్గం లేకపోవడంతో మురుగు నీరు ఇండ్ల ముందు వచ్చి చేరి కుంటగా మారుతున్నాయి. మురుగు నీరు ఇండ్ల ముందు నిల్వ ఉండటంతో ప్రజలు రోగాల బారినపడే అవకాశం ఉందని, మురుగు నీటితో దుర్గంధం వెదజల్లు తుందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో పట్టణ ప్రగతిలో భాగంగా కాలనీలో కొన్ని ఇండ్ల నుంచి వస్తున్న మురుగు నీరు పారేలా డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని కాలనీవాసులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని కాలనీ వాసులు ఆరోపించారు.వర్షాకాలంలో విషజ్వరాలు ప్రబలించే అవకాశం ఉంద కాలనీ వాసులు తెలిపారు. ఇక్కడ నెలకొన్న డ్రైనేజీ వ్యవస్థ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆయా కాలనీవాసులు కోరుతున్నారు.

చిన్నోనిపల్లికి మౌలిక వసతులను ఏర్పాటు చేస్తాం

- గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



నవ తెలంగాణ - గట్టు

చిన్నోనిపల్లి గ్రామస్తులకు మౌలిక వసతులను ఏర్పాటు చేస్తానని -గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గట్టు మండలం పరిధిలోని చిన్నోనిపల్లి గ్రామం ముంపుకు గురి కావడంతో అకాల వర్షం రావడంతో గ్రామంలో ఇండ్లలోకి నీళ్లు రావడంతో ప్రజలు నివసించడానికి ఇబ్బందిగా ఈ సందర్భంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చిన్నోనిపల్లి గ్రామాన్ని సందర్శించారుచిన్నోనిపల్లి గ్రామస్తులకు 250 మందికి 7500 రూపాయలు ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుంచి ఇల్లులు ఖాళీ చేసిన సందర్భంగా రవాణా ఖర్చుల కొరకు మాత్రమే ప్రభుత్వ నుంచి ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ.చిన్నోనిపల్లి గ్రామస్తులకు గతంలో కూడా చెప్పడం జరిగింది. రిజర్వాయర్లు ఇబ్బంది కలుగుతుందని గతంలో మీకు ఆర్ అండ్ ఆర్ సెంటర్ ని ఏర్పాటు చేసి మంచి మౌలిక వసతులను ఏర్పాటు చేస్తామని చెప్పడం తెలియజేశారు. రిజర్వాయర్లు దాదాపుగా 70% పూర్తయినది ఇప్పుడు అకాల వర్షం కారణంగా గ్రామంలో ఉన్న ఇండ్లలోకి నీళ్లు రావడంతో ప్రజలకు ఇబ్బందిగా కలుగుతుంది కాబట్టి ప్రతి ఒక్కరు కచ్చితంగా గ్రామాన్ని ఖాళీ చేసి నూతనంగా నిర్మాణం అవుతున్న ఆరెఆరె సెంటర్లో వెళ్లాలని కోరారు.చిన్నోనిపల్లి గ్రామస్తులకు ప్రభుత్వం నుండి రావాల్సిన అన్ని షిఫ్ట్ ఇన్ చార్జెస్, ఇల్లులు, పట్టాలు ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా వచ్చే విధంగా కృషి చేస్తాం. అదేవిధంగా ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుంచి రావాల్సిన ఆర్థిక సహాయాన్ని కూడా అందజేసే విధంగా నా వంతు కృషి చేస్తానని ఆర్ అండ్ ఆర్ సెంటర్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలతో నీరు విద్యుత్, సరఫరాను కల్పిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రతి ఒక్కరికి ఇళ్లను అందించే విధంగా ప్రభుత్వం తరపున నా వంతు కృషి చేస్తామని తెలిపారు.గతంలో ఆలూరు లో కూడా ఇలాంటి పరిస్థితి ఏర్పడినది అప్పుడు వారికి ఏ విధంగా అయితే అన్ని రకాల మౌలిక సదుపాయాలని ఏర్పాటు చేసి నూతన ఆర్ఎంఆర్ సెంటర్ ను ఏ విధంగా చేయడం జరిగిందో అదే విధంగా మీ గ్రామానికి కూడా అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఏర్పాటుచేసి ఆర్ అండ్ ఆర్ సెంటర్ అభివృద్ధికి ప్రభుత్వం తరపున కృషి చేస్తామని తెలిపారు. గ్రామస్తులు ప్రతి ఒక్కరు మాకు సహకరించాలి ఇతరుల మాటలు విని మీరు నష్టపోకండి మాకు సహకరించండి మిమ్మల్ని కాపాడుకునే బాధ్యత మాది అని పేర్కొన్నారు.త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి రెండు మూడు నెలల్లో చిన్నోనిపల్లి గ్రామస్తుల సమస్యలను పరిష్కరించి విధంగా కృషి చేస్తూ ప్రతి ఒక్కరికి ఇండ్లను ఇళ్ల పట్టాలను అందించే విధంగా నా వంతు ప్రయత్నం చేస్తానని భరోసా ని ఇచ్చారుఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి పటేల్ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, నాయకులు దేవేందర్, భగీరథ వంశీ, , వీరేష్, సెడ్రిక్,ముని చంద్ర గౌడ్, గ్రామస్తులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వినాయకునికి కలెక్టర్ బి.యం.సంతోష్

దంపతులు ప్రత్యేక పూజలు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో వినాయక చవితి సందర్భంగా ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలు ఆరోగ్యంగా, సుఖశాంతులతో ఉండాలని పూజలు నిర్వహించారు. సకల విఘ్నాలు తొలగించే విఘ్నే శ్వరుడి ఆశీస్సులు ఎల్లప్పుడు ప్రజలపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. మట్టి వినాయకులను పూజించడం వల్ల చెరువులు, జలాశయాలు కలుషితం కావని, మట్టి వినాయకులను పూజించడం మన సంస్కృతి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఏవో వీర భద్రప్ప, ఈడి ఎస్సి రమేష్ బాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై శ్రీనివాసులుకు సన్మానం



నవతెలంగాణ -గట్టు

గట్టు కేటి దొడ్డి ఎస్సై శ్రీనివాసులుని కలిసి శాలువతో సన్మానించారు. సన్మానించిన నడిగడ్డ హక్కుల పోరాట సమితి మండల నాయకులు గొంగళి విజిట్ కుమార్ కలిసి ఆయనను శాలువతో సన్మానించారు. వారితోపాటు కేటి దొడ్డి మండల్ నాయకులు మార్లబీడు నరసింహులు లక్ష్మయ్య నాగరాజు బుడ్డ నారాయల గోవిందు విజయ్సోంపురం తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పంపిణీ చేయాలి

-సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకటస్వామి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

డబల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు పంపిణీ చేయాలని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో వివిధ వార్డులను నుండి వచ్చిన డబల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధి దారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులందరికీ రెండు పడక గదుల ఇళ్ల పంపిణీ లో జాప్యాన్ని నిరసిస్తూ చేయాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆగస్టు 7న జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించామని అన్నారు. ఆ సందర్భంగా జిల్లా అధికార యంత్రాంగం మాట్లాడుతూ జిల్లా ఇన్చార్జి మంత్రిగారి సంతకం పూర్తయిన వెంటనే పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. కలెక్టర్ గారిని కలిసి నెల రోజులు పూర్తయిందని డబల్ బెడ్ రూమ్ ఇళ్లపై ఎటువంటి నిర్ణయం తీసుకున్నారో ప్రజలకు తెలియజేయాలని కోరారు. వర్షాకాలం వల్ల లబ్ధిదారులు అద్దె ఇళ్లలో శిథిల గృహాలలో ఉంటూ తీవ్ర భయానక పరిస్థితులను అనుభవిస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. లబ్ధిదారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని స్థానిక ప్రజాప్రతినిధులు సమన్వయంతో ఇన్చార్జి మంత్రి గారికి పరిస్థితిని వివరించి వెంటనే ఇళ్ల పంపిణీకి చర్యలు తీసుకోవాలని కోరారు. లబ్ధిదారుల్లో కొంతమంది చనిపోయారని మరింత కాలయాపన చేసి ఇళ్ళు వచ్చిన సంతోషం కూడా లబ్ధి దారులకు లేకుండా చేయవద్దని కోరారు. వేల రూపాయలను చెల్లిస్తూ అద్దె ఇళ్లలో ఉంటున్న పేదల బాధలను అర్థం చేసుకొని వెంటనే డబల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీకి అధికార యంత్రంగం స్థానిక ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఇప్పటికే తాము జిల్లా అధికార యంత్రాంగం స్థానిక ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగి చివరికి పోరాట బాట పట్టామని అన్నారు. లబ్ధిదారుల ఎంపిక జిల్లా అధికార యంత్రాంగం స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలో అనేక విచారణలు చేసే ఎంపిక చేసినప్పటికి ఇళ్ల పంపిణీలో జాప్యం ఎందుకు చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. వెంటనే డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేయకపోతే లబ్ధి దారులు అందరినీ కలుపుకొని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని జిల్లా అధికార యంత్రాంగం స్థానిక ప్రజాప్రతినిధులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ, డబల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధి దారులు కే.రాజేష్ నరేందర్ భాష ,పార్వతమ్మ ,కురుమన్న ,సాదిక్ ,ఖాజాబి, ఆంజనేయులు, భవాని బాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు



నవ తెలంగాణ-కృష్ణ

కులోన్మాది చక్రపాణిని వెంటనే అరెస్టు చేసి, ఉద్యోగం నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ముడుమల్ దళిత న్యాయ పోరాట కమిటీ చేపట్టిన నిరాహార దీక్ష ఆదివారం 4వ రోజుకు చేరింది. దళితులను అవమానపరిచి దళితుల పెళ్లిని అడ్డుకున్న చక్రపాణి వెంటనే అరెస్టు చేయాలని ముడుమల్ దళిత న్యాయ పోరాట కమిటీ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చక్రపాణి ఒక ప్రభుత్వ ఉద్యోగి అయిఉండి కూడా చట్టాలను తుంగలో తొక్కుతూ దళితుల పెళ్లి అడ్డుకొని అవమానపరిచాడన్నారు. అంతే కాకుండా ప్రభుత్వ ఉద్యోగి అయిన ఆయన దేవాలయ శాఖ నుండి ధూప దీపా నైవేద్య నుంచి ఉద్యోగ జీతభత్యాలను పొందుతూ ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నాడని ఆరోపించారు, ఈయనపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదై రోజులు గడుస్తున్నా ప్రభుత్వం గాని పోలీస్ వ్యవస్థ గాని ఎందుకు చక్రపాణిని అరెస్టు చేయలేకపోతుందని ప్రశ్నించారు. ప్రభుత్వమే ఒక ఉన్మాదిని కాపాడుతుంద అనే ప్రశ్న ఉద్భవిస్తుందని వెంటనే ఆయనను అరెస్టు చేయకపోతే ఈ ఉద్యమాన్ని తీవ్రస్థాయికి తీసుకువెళ్తామని వారు హెచ్చరించారు.కార్యక్రమంలో దళిత బహుజన ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

కొలువుదీరిన గణనాథులు



భక్తులను ఆకర్షిస్తున్న విగ్రహాలు

నవతెలంగాణ -నర్వ

మండలంలో గణేశుని నవరాత్రోత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. గ్రామ గ్రామాన, వాడ వాడల్లో యుకులు, యువజన సంఘాల ఆధ్వర్యంలో అందంగా ఆకర్శణీయంగా మండపాలను ఏర్పాటు చేసి వివిధ రూపాల్లో గణనాథులను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు.

నర్వ మండల కేంద్రం, మండల పరిధి లోని రాయికోడ్, రాజుపల్లి, పాతర్చేడ్, లంకాల్, ఉండేకోడ్,సీపూర్,కల్వాల,జంగంరెడ్డిపల్లిప తదితర గ్రామాల్లోని వివిధ కాలనీల్లో గణపతి నవరాత్రుల సందర్భంగా శనివారం గణనాథులు కొలువుతీరారు.

మక్తల్ : పట్టణం రాయచూర్ రోడ్‌లో గల వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయం దగ్గర వినాయక చవితిని పురస్కరించుకుని ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో గణనాథుడిని ప్రతిష్టించారు. ఈ సందర్భంగా ఆజాద్ నగర్‌లో గల వడ్ల వారి ఇంటి నుంచి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో పాటు, కట్ట సురేష్ ఆర్యవైశ్య యువకులు ఊరేగింపుగా వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయం వద్దకు మట్టి గణనాథుని తెచ్చి విగ్రహ దాత కడుమూరు లావణ్య జగదీష్ దంపతులచే ఆలయ అర్చకులు పవన్ కుమార్ జోషి పూజలు నిర్వహించి ప్రతిష్ఠించారు. మొదటిరోజు పూజ సేవకర్తలు మనసాని సరళ వెంకటేష్, మనసాని దేవి పద్మావతి సురేష్, కల్వల శారద బాలనరసయ్య , ముగ్గురు దంపతులు, వారి కుటుంబ సభ్యులచే గణనాథుడికి అభిషేకం, అష్టోత్తర శతనామావళి, విశేష పూజలు నిర్వహించి, అనంతరం తీర్థ ప్రసాదాలు, అల్పాహారము వితరణ చేశారు,కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొత్త శ్రీనివాస్ గుప్త, అధ్యక్షుడు కట్టా సురేష్ ,ఆర్యవైశ్య యువకులు, ప్రెసిడెంట్ వెంకటేష్, నరసింహస్వామి, తిరుపల్, రాకేష్, రాఘవేంద్ర, హరీష్, వినయ్,కిరణ్, శరణ్, రంజిత్, అశ్విన్, రంగనాథ్,మహిళలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.





ఊట్కూర్ : మండలంలో 23 గ్రామ పంచాయతీల్లో మండపాలలో గణనాథులు కొలువు తీరారు గణనాథుల కు భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. మండపాల దగ్గర భజనలు చేస్తూ భక్తి పాటలతో భక్తిని చాటుకుంటున్నారు. వర్షాకాలం కావడంతో మండపాల దగ్గర మండపాల కమిటీ సభ్యులు తగిన జాగ్రత్తలు చేపడుతున్నారు.

మాగనూర్: మండలం పరిధిలో ఉన్నటువంటి నెరడగం గ్రామంలో వినాయక చవితి పండుగ ఉత్సవ సందర్భాలలో భాగంగా నేరడగం గ్రామంలోని శ్రీ మరేమవ్వ దేవాలయం దగ్గర వెలసిన గణనాథుడికి ఇష్టమైన లడ్డు ప్రసాదాలు చేసి గ్రామ పెద్దలతో కలిసి ఘనంగా అంగరంగ వైభవంగా పూజలు జరిపారు. ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రామ మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్, మాజీ ఎంపిటిసి కె ఎల్లారెడ్డి, మాజీ సర్పంచ్ ఉషనప్ప, వార్డు మెంబర్ ఉట్కూరు మొగలప్ప, బాలప్ప, గ్రామ పెద్దలు బోయ కృష్ణప్ప మల్లేపల్లి నాగప్ప, పింజరి చాలీం, కమిటీ అధ్యక్షులు కావలి రాజు, బి అంజి, బి శ్రీధర్, జి బాబు, కమిటీ యొక్క సభ్యులు కీరలింగప్ప, రాహుల్, నరేష్, బాలు, జి సిద్ధు, కే సిద్ధు, జి వెంకటేష్, కే వెంకటేష్, గణేష్, బసంత్, మల్లేష్, కురుమప్ప, గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట
సోమవారం | సెప్టెంబర్ 09 2024 | www.navatelangana.com

28న కలెక్టరేట్ ముందు ధర్నా :సీఐటీయూ

నవతెలంగాణ- నారాయణపేట



వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగ, కార్మికులు సమస్యల పరిష్కారం కోసం ఈనెల 28న కలెక్టర్ కార్యాలయం ఏదుట ధర్నా నిర్వహించ నున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి బలరాం తెలి పారు. ఆదివారం మక్తల్ నియోజకవర్గం కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగ, కార్మికులు శ్రమ దోపిడికి గురవుతున్నారని కనీస వేతనం అమలు కావట్లేదని, పీఎఫ్, ఈఎస్ఐ వంటి చట్టబద్ధమైన సౌకర్యాలు అందట్లేదన్నారు. 13వ తేదీ వరకు కార్మికుల సమస్యలపై అధ్యయనం చేసి 20 నుంచి 25వ తేదీ వరకు ఆయా మండల కేంద్రాల్లో సదస్సులు, రిలే దీక్షలు చేపడుతున్నామని తెలిపారు.అప్పటికి వరకు ప్రభుత్వం స్పందించకపోతే 28న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా నాయకులు పుంజనూర్ ఆంజనేయులు, గోవిందరాజు జోషి, కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

వినాయక శోభయాత్ర బందోబస్తు

నవ తెలంగాణ - ఊట్కూర్

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శనివారం సాయంత్రం డీఎస్పీ ఎన్.లింగయ్య మండల కేంద్రంలోని గణేష్ రూట్ మార్గాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్ద చెరువు దగ్గర క్రేన్ ఏర్పాటు చేసే ప్రదేశాన్ని పరిశీలించి అక్కడ బారికేట్స్ ఏర్పాటు చేయాలని ఎస్సై కృష్ణంరాజుకు సూచించారు. అలాగే టౌన్‌లో గణేష్ విగ్రహాల శోభయాత్రకు వెళ్లే రూట్లలో బందోబస్తు, రూఫ్ టాప్ బందోబస్తు, ఎక్కడెక్కడ పికెట్స్ ఏర్పాటు చేయాలి, గణేష్ శోభాయాత్ర వచ్చే రూట్లలో ట్రాఫిక్ డైవర్షన్ గురించి ఎస్సై నోట్ చేసుకోవాలన్నారు. అనంతరం డీఎస్పి మాట్లాడుతూ ఉట్కూరులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తామని, అలాగే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, నిమజ్జనం చేసే చెరువు దగ్గర తగిన బందోబస్తు ఏర్పాటుతోపాటు చిన్న పిల్లలు, వృద్ధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు ముందస్తు జాగ్రత్తగా గజ ఈత గాళ్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అన్ని శాఖల సమన్వయంతో శాంతియుతంగా వినాయక ఉత్సవాలు విజయవంతంగా జరిగే విధంగా చూడాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్సై కృష్ణంరాజు గణేష్ మండపాల నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

పూర్తిగా ధ్వంసమైన రోడ్డు

- గుంతల రోడ్డులో పడి ప్రాణాలు కోల్పోయిన యువకుడు
- బహుజన ఉద్యమకారుడు గార్లపల్లి మల్లన్న



నవతెలంగాణ-దోమ

మండల కేంద్రం మీదుగా సాయంత్రం 6 గంటలకు కోస్గి టు పరిగి హైదరాబాద్ వెళ్లే బస్ పాలేపల్లి దోమ మధ్యలో రోడ్డు చాలా ఇరుక్కు ఉన్న స్థితిలో ముందు నుంచి వస్తున్న వెహికల్‌కు సైడ్ ఇవ్వబోయి గుంతలో బస్సు ఇరుక పోయిందని బహుజన ఉద్యమకారుడు గార్లపల్లి మల్లన్న తెలి పారు. ఆర్టీసీ సంస్థ నిర్లక్ష్యం వల్ల ప్రయాణికులకు ఇబ్బందులు తప్పట్లేదని ఆయన అన్నారు. వర్షం పడడంతో బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారిందని కొంతకాలంగా దోమ మీదుగా పాలే పల్లి ఐనాపూర్ మల్లే పల్లి మీదుగా కోస్గి వెళ్లే రహదారి పూర్తి ధ్వంసమైన పరిస్థితి నెలకొంది. అధి కారులకు, పరిగి మాజీ ఎమ్మెల్యేకి, ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డికి దృష్టికి పలు మార్లు తీసుకుపోయినా పట్టించుకోవడం లేదన్నారు. వారం రోజుల కింద రెండు మోటర్ సైకిల్ ఒకటి ఒకటి ఢీకొనడంతో ఒక యువకుడు మృతిచెందాడని తెలిపారు. తక్షణమే ఉన్నత అధికారులు స్పం దించి చర్యలు చేపట్టా లని ఆయన కోరారు.

దోమ వాగును ఐనాపూర్ మీదుగా దాదాపూర్ చెరువుకు అనుసంధానం చేయాలి

- దాదాపూర్ గ్రామ బీఆర్ఎస్ నాయకులు గురుచరణ్



నవతెలంగాణ-దోమ

దోమ వాగును ఐనాపూర్ మీదుగా దాదాపూర్ చెరువుకు అనుసంధానం చేయాలనీ దాదాపూర్ గ్రామ బీఆర్ఎస్ నాయకులు గురుచరణ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సంవత్సరం కురుస్తున్న వర్షాలకు కాలువల ద్వారా దోమ చెరువు తొందరగా నిండి ఆ నీరు వేరే గ్రామాలకు వేరే మండలాలకు వెళ్తున్నాయని తెలిపారు. ఆ నీటిని పరిగి నియోజ కవర్గం మండలంలోని పాలేపల్లి, ఐనాపూర్ మీదుగా దాదాపూర్ చెరువులోకి కాలువలు మళ్లించాలని స్థానిక ప్రజా ప్రతినిధులను కోరారని తెలిపారు. దాదాపూర్ చెరువు నిండితే దాని మీదుగా కొత్తపల్లి, గుండాల, వెన్నచేడ్ ఆయా గ్రామాలకు మేలు చేకూరుతుందని తెలిపారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం



నవతెలంగాణ-ఆమనగల్

కడ్తాల్ మండలంలోని వంపుగూడ గ్రామానికి చెందిన పోతుగంటి భీమయ్య అనారోగ్యంతో బాధపడుతు ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న చెల్లంపల్లి కాంగ్రెస్ నాయకులు చల్లా సురేందర్ రెడ్డి ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. తన వంతు తక్షణ సాయంగా వారికి రూ.5 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్, నాయకులు మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, రాజు, యాదయ్య, శ్రీశైలం, మహేష్, విగ్నేష్, జంగయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

దోమ మండలంలో వినాయక చవితి వేడుకలు





నవతెలంగాణ-దోమ



మండల పరిధిలోని శనివారం అన్ని గ్రామాల్లో గణనాథుని ప్రధాన విధుల్లో బ్యాండ్ మేళలతో విగ్రహలను ప్రతిష్టించి ఘనంగా పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. 5,9,12,13 రోజులపాటు జరిగే ఈ గణనాథుని ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు మండపాలను అందంగా అలంకరించారు.



అనుమతి ఒక్కటే .. ట్రిప్పులెన్నో..

- ఇష్టారాజ్యంగా గుట్టను కొల్లగొడుతున్న - మట్టిమాఫియా
- పట్టించుకోని అధికారులు
- ప్రభుత్వ ఖజానాకు గండి



నవతెలంగాణ -నారాయణపేట

ఒక ట్రిప్పుకు అనుమతి తీసుకొని లెక్కలేనన్ని ట్రిప్పుల మట్టిని తరలిస్తూ గుట్టను కొల్లగొడుతూ మట్టి మాఫియా సొమ్ము చేసుకుంటున్న పట్టించుకునే నాథుడే లేడని పట్టణ ప్రజలు వాపోతున్నారు. నారాయణపేట పట్టణ శివారు దామరగిద్ద రోడ్ కొండారెడ్డిపల్లి చెరువు సమీపంలో ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 104లో గల గుట్ట గతంలో ఎంతో సుందరంగా ఉండేది. నారాయణపేట జిల్లాగా ఏర్పడిన తర్వాత ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాలలో కొనసాగుచున్నాయని కలెక్టర్ కార్యాలయం కోసం పట్టణ శివారులో గల సింగారం ఎక్స్ రోడ్ దగ్గర ప్రభుత్వ స్థలంలో కలెక్టర్ భవనానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భూమి పూజ నిర్వహించారు. ఎస్పీ కార్యాలయం కోసం ఉట్కూరు మండలం వల్లంపల్లి గ్రామ శివారులో గల స్థలాన్ని పరిశీలించారు. అక్కడే ఎస్పీ కార్యాలయం ప్రారంభమవుతుందని అప్పుడు పుకార్లు పుట్టాయి. కానీ కొండారెడ్డిపల్లి చెరువు దగ్గర గల ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 104 లో ఎస్పీ కార్యాలయం నిర్మించడానికి సిద్ధమయ్యారు. కార్యాలయ నిర్మాణం కోసం గుట్టను చదును చేసేందుకు మట్టి తరలించుందు కొందరు అనుమతులు లేకుండానే ఇష్టాను సారంగా గుట్టను తవ్వి మట్టిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో గుట్ట ప్రాంతం గోతుల మయమైంది. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నాయి ఆ గుంతలలో నీరు ఆగి అటువైపు వెళ్లే వ్యవసాయదారులకు చాలా ఇబ్బందికరంగా మారుతున్నది. ఇష్టానుసారంగా టిప్పర్లతో మొరం అమ్మి లాభాలను తమ సొంతం చేసుకొనుచున్నారు. టిప్పర్లకు నంబర్ ప్లేట్లు లేకుండా కూడా మొరం టిప్పర్ల ద్వారా వ్యాపారం కొనసాగిస్తున్నారు. టిప్పర్లకే కాకుండా ఎక్స్ కవేటర్ ద్వారా అనుమతులు లేకుండా మొరాన్ని తవ్వడం ప్రారంభించారు. అనుమతులు లేకుండా అతివేగంతో మొరం టిప్పర్లు నడపడంతో యాక్సిడెంట్లు కూడా జరిగి చనిపోయిన సంఘ టనలు కూడా ఉన్నాయి. గత కలెక్టర్ కోయ శ్రీహర్ష టిప్పర్ల యజమానుతో మంతనాలు జరిపి ఒక టిప్పర్ మొరానికి రు.750 డీడీ కట్టి అనుమతి తీసుకోవాలని తెలిపారు. అప్పటి నుండి టిప్పర్ యజమానులు ఒకే ఒక్క టిప్పర్ అనుమతి కొరకు రు.750 డీడీ కట్టి రోజంతా ఎన్నో టిప్పర్ల మొరం తరలిస్తున్నారు. అనుమతులు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ఉన్నా అది లెక్కచేయకుండా రాత్రింబవళ్లు మట్టిని తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి టిప్పర్ల అనుమతులు పరిశీలించి ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



అనుమతులు లేకుండా తరలిస్తే చర్యలు

- నారాయణపేట తహసీల్దార్

అనుమతులు ఉన్నవారికి మాత్రమే మొరం కొట్టడానికి వీలుంటుందని తెలిపారు. అనుమతులు లేకుండా టిప్పర్ల ద్వారా మొరం తరలిస్తే టిప్పర్ల యజమానులపై చర్యలు తీసుకుంటాం.

బాధ్యతగా విధులు నిర్వర్తించాలి

హోంగార్డ్ దర్బార్‌లో ఎస్పీ యోగేష్ గౌతమ్



నవ తెలంగాణ- నారాయణపేట

హోంగార్డులు బాధ్యతగా విధులు నిర్వర్తించి పోలీస్ శాఖ ప్రతిష్టను పెంపొందించాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. నారాయణపేట జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న హోంగార్డ్ ఆఫీసర్లకు ఆదివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో హోంగార్డ్ దర్బార్ నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఎస్పీ హోంగార్డుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారు మహబూబ్ నగర్ బదిలీ గురించి అడగగా ఇది ఉమ్మడి జిల్లా హెూంగార్డు ల సమస్య అని సొంత జిల్లాలు ఎక్కడ ఉంటారు. దానికి సంబంధించిన విల్లింగ్ లెటర్ ఇవ్వాలని తొందరలో పరిష్కరిస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు. యూనిఫాం అలవెన్స్ పెండింగ్, ప్రతి నెల లేటుగా వేతనం పడుతుందని, హెూంగార్డుల బదిలీల గురించి అడగగా ఎస్పీ తొందరలోనే లిస్ట్ ఔట్ చేసి బదిలీ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. క్రమశిక్షణ, సమయపాలన ఎంతో అవసరమన్నారు. బాధ్యతారహితంగా విధులు నిర్వర్తిస్తే విధుల నుంచి తొలగిస్తామన్నారు. కావున జాగ్రత్తగా విధులు నిర్వర్తించుకోవాలని, పిల్లల్ని బాగా చదివించాలని కుటుంబ సభ్యులను మంచిగా చూసుకోవాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సీఐ రామ్‌లాల్, ఆర్ఐ నరసింహ, హోంగార్డ్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

హనుమాన్ మందిర్‌కు విరాళం అందజేత

ఊట్కూర్ : మండల కేంద్రమైన ఉట్కూర్ లోని గోశాల హనుమాన్ మందిర్ నిర్మాణానికి తన వంతుగా బి.కే.ఆర్ ఫౌండేషన్ అధినేత సంఘంబండ బాలకృష్ణారెడ్డి తన వంతు సహాయంగా రూ.50 వేలను మక్తల్ మాజీ జెడ్పిటిసి సంఘంబండ లక్ష్మారెడ్డి ద్వారా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మారెడ్డిని ఇతర పెద్దలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మణెమ్మ, కాంగ్రెస్ నాయకులు మోహన్ రెడ్డి , ఎల్కోటి జనార్దన్ రెడ్డి, ఎల్కోటి లక్ష్మీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

నవ తెలంగాణ -ఊట్కూర్

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ చింత రవిని అంబేద్కర్ సంఘం, బీఎస్పీ నాయకుల మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షుడు రంగమొల్ల దశరథ్, బీఎస్పీ నాయకులు రోష్ణ గౌతమ్, వెంకటేష్ , దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ -మాగనూర్

నారాయణపేట జిల్లా మాగనూరు మండలానికి చెందిన విలేఖరి వెంకటపతి మృతి చెందగా ఆయన భార్య బ్యాగరి లక్ష్మికి జర్నలిస్టుల సంక్షేమ నిధి నుంచి రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందజేశారు. ఆదివారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మృతుడి భార్య లక్ష్మికి రూ.1 లక్ష చెక్కు అందజేశారు. ఈ కార్యక్రయమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నీట మునిగిన పంటలు

ఆందోళనలో రైతులు



కృష్ణ : కృష్ణ మండలంలో 15 రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు రైతులకు కన్నీరు పెట్టిస్తుంది. మండలం లోని కున్సి, ఖాన్ దొడ్డి, అలంపల్లి తదితర గ్రామాల్లో పత్తి పంటల్లోకి వర్షపు నీరు చేరడంతో పూర్తిగా పాడయ్యాయి. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేయగా వర్షం వల్ల పంటచేలలో నీరు నిలిచి కళ్ల ముందే పంటలు పాడయ్యాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేయగా పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖాన్‌దొడ్డి గ్రామంలో దుకాణం సూర్యనారాయణ అనే రైతు మూడు ఎకరాల పత్తి పంట మొత్తం నీట మునిగిపోయింది. అప్పు చేసి పంటలు సాగు చేస్తే చేతికొచ్చిన పంట నీటిలో మునగడంతో తమకు అప్పులే మిగులుతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వమే పత్తి రైతులని ఆదుకోవాలని కోరుతున్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

ఊట్కూర్ : మండల పరిధిలోని వల్లంపల్లి గ్రామానికి చెందిన ఎడవల్లి నారాయణ కుమారుడు శివకు వైద్య ఖర్చుల కోసం మంజూరైన రూ.లక్ష చెక్కును ఆదివారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి లబ్ధిదారి కుటుంబ సభ్యులకు అందజేశారు.కార్యక్రమంలో నాయకులు రవికుమార్ పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన ప్రశాంత్‌కుమార్ రెడ్డి

ఊట్కూర్: తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్‌ను నారాయణ పేట జిల్లా డీసీసీ అధ్యక్షుడు కే.ప్రశాంత్ కుమార్ రెడ్డి ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

ఉట్‌పల్లి శృంగేరి ఆలయం సమీపంలో భారీగా మురుగు నీరు







- ఇబ్బందులు పడుతున్న స్థానికులు
- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-శంషాబాద్

మున్సిపాలిటీ పరిధిలోని ఉట్‌పల్లి సదరన్ హెూమ్స్ శృంగేరి ఆలయం సమీపంలోని కాలనీలో భారీగా మురుగు చేరింది. ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఉపరితలం నుంచి వాన నీరుతో పాటు మురుగునీరు కాలనీలోకి వస్తున్నది. దీంతో అక్కడ మురుగు గుంతలు ఏర్పడ్డాయి. కాలనీలో ప్రజలు అడుగు బయట పెట్టలేని పరిస్థితి ఏర్పడింది. దోమలు, ఈగలు, విపరీతంగా పెరిగాయి. దోమల కారణంగా దద్దుర్లు, పుండ్లు, దురద ఏర్పడి ఆస్పత్రి పాలు అవుతున్నామని కాలనీ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముక్కుపుటాలు అదిరే స్థాయిలో దుర్గంధం వెదజల్లుతుంది. అంతర్జాతీయ విమానాశ్రయం ఉన్న శంషాబాద్ మున్సిపాలిటీలో పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. శంషాబాద్ మున్సిపాలిటీ శరవేగంగా అభివృద్ధి చెందుతుందని చెబుతున్నప్పటికీ మురుగు సమస్య మాత్రం ఎక్కడి గొంగడి అక్కడే అన్న చందంగా తయారయింది. కాలనీకి చెందిన బాలరాజ్ మాట్లాడుతూ.. చాలా రోజుల నుంచి కాలనీలో డ్రయినేజీ పొంగుతున్నదని తెలిపారు. చాలా మురుగు చేరి దోమలు ఈగలు దుర్వాసన వస్తుందన్నారు. పైనుంచి వచ్చే డ్రయినేజీ తమ కాలనీలో లీకై పెద్ద ఎత్తున చేరుతుందని దీనికి తోడు వర్షం నీరు కూడా ఇబ్బంది పడుతున్నామని అన్నారు. ఈ నీరు కిందికి పోవడానికి అవకాశం ఉన్న అక్కడ కొంతమంది ఒక్కోకపోవడంలో ఈ పరిస్థితి దాపరించిందని తెలిపారు. ఈ విషయంపై మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నామని అన్నారు.

అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం



నవతెలంగాణ-చందానగర్

చందానగర్‌లో అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం చందానగర్ డివిజన్ పరిధిలోని తపస్వీ ఫౌండేషన్ అనాథశరణాలయంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ హాజరై విద్యార్థులకు స్టడీ మెటీరియల్ నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ళు, షార్ప్ నర్లు, ఎరేజర్లు, ఎక్కాల పుస్తకాలు అకౌర్డింగ్, పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ..అక్షరజ్ఞానంతోనే సమాజంలో అసమానతలు తొలగు తాయన్నారు. విద్యతోనే మానవుని సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందన్నారు. యూనిస్కో వారు 1967నుండి సెప్టెంబర్ 8వ ప్రతి సంవత్సరం ఒక నినాదంతో నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ సంవత్సరం నినాదం 'అక్షరాస్యత, బహుభాషా విధానం' అనే నినాదంతో నిర్వహిస్తున్నారని తెలిపారు. యువతీ, యువకులు అడుగులు ముందుకు వేసి దేశాభివృద్ధిలో పాలు పంచుకోవాలని అక్షరాస్యత వలన జాతీయ సమైక్యత, సమగ్రత, సనాతన సంస్కృతీ సంప్రదాయాలతో పాటు ప్రపంచంలోని వివిధ దేశాల సంస్కృతీ సంప్రదాయాలతో పాటు నూతన సాంకేతికతను అందిపుచ్చుకునేందుకు అవకాశముంటుందన్నారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నండూరి వెంకటేశ్వరరాజు, జనార్దన్, ఉమా చంద్రశేఖర్, జీవీ.ధర్మసాగర్, జిల్ మల్లేష్, ఆశ్రమ నిర్వాహకురాలు శాంతి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే ధ్యేయంగా ఆదిబట్ల మున్సిపాలిటీ

- చైర్మెన్ మర్రి నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ-ఆదిబట్ల

శరవేగంగా ఆదిబట్ల మున్సిపల్‌లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఆదిబట్ల మున్సిపల్ పరిధిలోని 1వ వార్డులో రూ.11 లక్షలతో ఆదిబట్ల మున్సిపల్ చైర్మెన్ మర్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన నిర్మాణ సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. చైర్మెన్ మాట్లాడుతూ..పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతీ వార్డు పరిశుభ్రంగా ఉండటానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు పల్లె గోపాల్‌గౌడ్, స్థానిక కౌన్సిలర్ నల్లవోలు లావణ్య పాండురంగారెడ్డి, మాజీ సర్పంచ్ భూపతి గళ్ళరాజు, సాయిబాబాగౌడ్, రజనీకాంత్ గౌడ్, జమ్మ శ్రీశైలం, గజ్జల నరసింహ, మహేందర్ రెడ్డి, ప్రభాకర్, నరేందర్‌గౌడ్, కోరే నరసింహ ఏఈ వీరాంజనేయులు, కమిషనర్ బాలకృష్ణ, గ్రామ పెద్దలు, మున్సిపాలిటీ సిబ్బంది, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

'మల్కన్‌గిరి' పై యూత్ గురి..!

- ప్రత్యేక గ్రామపంచాయతీ ఏర్పాటులో యువకులే కీలకం



నవతెలంగాణ-బషీరాబాద్

బషీరాబాద్ మండలంలోని మల్కన్‌గిరి గ్రామం ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు కావడంతో రానున్న స్థానిక ఎన్నికల్లో గ్రామ యువకులు సర్పంచ్ పదవిపై గురిపెట్టారు. కొన్నేండ్లుగా బషీరాబాద్ మండలంలోని కాసిం పూర్ గ్రామపంచాయతీ అనుబంధంగా మల్కాన్‌గిరి గ్రామం కొనసాగింది. మాల్కన్‌గిరి గ్రామాన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని గతంలో గ్రామ యువకులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. అప్పటి తాండూర్ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఆదేశాల మేరకు బషీరాబాద్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రాజు పటేల్ రిలే నిరాహార దీక్ష కొనసాగిస్తున్న వారి దగ్గరకు వెళ్ళి, తాండూర్ ఎమ్మెల్యేగా రోహిత్ రెడ్డి మల్కన్‌గిరి గ్రామంలో ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేస్తామని సమ్మె విరమించుకోవాలని భరోసా కల్పించారు. ప్రస్తుతం మల్కన్‌గిరి ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటుకు గెజిట్ విడుదల కావడంతో రానున్న స్థానికసంస్థ ఎన్నికలు జరుగునున్నాయి. ఈ నేపథ్యంలో గ్రామయువకులు రాజకీయపరంగా స్థిరపడాలని చర్చలు జోరుగా కొనసాగుతున్నాయి.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-తలకొండపల్లి

ఆపదలో ఉన్న కుటుంబాన్ని ఆదుకోవడానికి సింగల్ విండో డైరెక్టర్ కటికల శేఖర్ యాదవ్ ముందుకొచ్చారు. మండల కేంద్రంలోని ఆదివారం కురిసిన వర్షానికి గుడిసె పెంటయ్య ఇల్లు కూలి పోయి కుటుంబీకులకు స్వల్ప గాయాలు ఆయ్యాయి. విషయం తెలుసుకొన్న మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ ముఖ్యఅనుచరుడు సింగల్ విండో డైరెక్టర్ కటికల శేఖర్ యాదవ్ తనవంతుగా రూ.2 వేలు నిత్యావసర సరుకులు 25 కేజీల బియ్యం బాధితకుటుంబానికి సాయం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లలిత జోతయ్య మల్లేష్, మల్లేష్, మాజీ వార్డు మెంబర్ వెంకటయ్య రాములు తదితరులున్నారు.

